
తిరుమలకు భారీ వర్షాల హెచ్చరిక

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



మంగళవారం 15 అక్టోబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 121 పేజీలు 08 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజలకు అలెర్ట్ మెస్సేజ్‌లు పంపండి ❖ ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా చూడాలి ❖సీఎం చంద్రబాబు**

**అమరావతి-సూర్య వాస్తవం**

'అల్పపీడనం నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి. అతిభారీ వర్షాలు కురిసే ప్రాంతాల్లో మొబైల్ ఫోన్లకు మెస్సేజ్‌లు పంపి ప్రజలను అలెర్ట్ చేయాలి' అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అల్పపీడన ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సోమవారం మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 'చెరువులు, కాలువలు, నీటి వనరుల వద్ద పర్యవేక్షణ ఉంచాలి. కట్టల పరిరక్షణపై దృష్టి పెట్టాలి. పొంగి ప్రవహించే వాగులు, కాలువల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. నిరంతరం అప్రమత్తతతో ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూడాలి. చెరువులు, రిజర్వాయర్లు నిండేలా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలి' అని ఆదేశించారు. నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా పెట్టినట్లు అధికారులు చెప్పారు.



సోమవారం మంత్రి నారాయణ నెల్లూరు నుంచి మున్సిపల్ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పట్టణాల్లో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరోవైపు జిల్లా కలెక్టర్లు, అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశాలు చేశారు. రెవెన్యూ, విపత్తుల శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియాతో కలిసి, కలెక్టర్లతో సీఎస్ సమీక్ష నిర్వహించారు. 'పోలీస్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ అధికారులు అలెర్ట్‌గా ఉండాలి. శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లోని వారిని సచివాలయ సిబ్బంది సురక్షిత భవనాల కు తరలించాలి. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులందరినీ వెంటనే వెనక్కి రప్పించాలి. భారీ వర్షాలతో పొంగిపొర్లే

- మిగతా 2లో..

## ప్రధాని మోడీని కలిసిన ఢిల్లీ సీఎం అతీశీ..



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ ప్రధాని నరేంద్రమోడీని కలిశారు. ఆమె సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి ప్రధానిని కలిశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఢిల్లీ అభివృద్ధి, సంక్షేమానికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందుతుందని

- మిగతా 2లో..

## లిక్కర్ మాఫియా.. సిండికేట్ల అడ్డాగా రాష్ట్రం

**- జగన్మోహన్‌రెడ్డి**



**అమరావతి -సూర్య వాస్తవం**

లిక్కర్ మాఫియాకు, సిండికేట్లకు అడ్డాగా రాష్ట్రం మారిపోయిందని మాజీ సిఎం, వైపిపి అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి విమర్శించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అవినీతి చేయడం కోసమే ప్రభుత్వ మద్యం దుకాణాలను మూసేసి వాటిని

- మిగతా 2లో..

## వక్ఫ్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన ప్రతిపక్ష ఎంపీలు



**న్యూఢిల్లీ -సూర్య వాస్తవం**

వక్ఫ్ (సవరణ) బిల్లును పరిశీలిస్తున్న పార్లమెంటరీ కమిటీ సమావేశాన్ని సోమవారం పలువురు ప్రతిపక్ష ఎంపిలు బహిష్కరించారు. కమిటీ నిబంధనలకు అనుగుణంగా పనిచేయడం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపిలు గౌరవ్ గొగోరు, ఇమ్రాన్ మసూద్, డిఎంకె ఎంపి ఎ. రాజా, శివసేన (యుబిటి) ఎంపి అరవింద్ సావంత్, ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఒవైసీ, సమాజ్‌వాద్ పార్టీ ఎంపి మొహిబుల్లా, ఆప్ ఎంపి సంజరు సింగ్‌లు ఈ సమావేశాన్ని బారుకాట్ చేశారు. తమ తదుపరి కార్యాచరణను నిర్ణయించేందుకు ప్రతిపక్ష సభ్యులు అనంతరం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. లోక్‌సభ స్పీకర్‌ని సంప్రదించవచ్చని ఇద్దరు ఎంపిలు సూచించారు. బిల్లుని పరిశీలిస్తున్న పార్లమెంట్ జాయింట్ కమిటీ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేయడం లేదని ఎంపి అరవింద్ సావంత్ మీడియాతో పేర్కొన్నారు.

## నేడు తీవ్ర అల్పపీడనం

**- దక్షిణ కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు**



**విశాఖపట్నం-సూర్య వాస్తవం**

ఆగ్నేయ బంగాళాఖాతంలో సోమవారం ఏర్పడిన అల్పపీడనం రేపటికి తీవ్రరూపం దాల్చే అవకాశముందని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ అల్పపీడనం ప్రస్తుతం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతోంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీరం వెంబడి 35- 45 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీయనున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో వానలు దంచికొడుతున్నాయి. ఈ సమయంలో మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లకూడదని వాతావరణశాఖ అధికారులు స్పష్టం చేశారు. నేడు బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, నెల్లూరు, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉండగా, పశ్చిమ గోదావరి, కృష్ణా, పల్నాడు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి

- మిగతా 2లో..

## పరిపాలనలో చంద్రబాబు నాకు స్ఫూర్తి

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**కంకిపాడు-సూర్య వాస్తవం**

పరిపాలనలో చంద్రబాబు తనకు స్ఫూర్తి అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సోమవారం ఉదయం కృష్ణా జిల్లాలోని కంకిపాడులో పల్లె పండుగ కార్యక్రమాన్ని పవన్ కల్యాణ్ ప్రారంభించారు. 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు పవన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలు అభివఅద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న అపారమైన అనుభవం ఆంధ్రప్రదేశ్ కు ఎంతో బలమని అన్నారు. రాష్ట్రం అభివఅద్ధి చెందాలంటే ఎంతో అనుభవం ఉన్న నాయకుడు అవసరమని, చంద్రబాబు వంటి నాయకుడి అనుభవాన్ని వాడుకోకపోతే తప్పు చేసినవాళ్లమవుతామని చెప్పారు. అందుకే టీడీపీతో కలిసి కూటమిగా ఏర్పడ్డామన్నారు. ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఎన్నో దెబ్బలు



తిన్నామని, తట్టుకుని నిలబడ్డామని చెప్పారు. పరిపాలనలో చంద్రబాబు తనకు స్ఫూర్తి అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వాన్ని పదేపదే విమర్శించడం తనకు ఇష్టం ఉండదని, ఎంతో పారదర్శకంగా తమ ప్రభుత్వ పాలన కొనసాగుతోందని చెప్పారు. ప్రభుత్వ అధికారులు కూడా పారదర్శకతతోపని చేయాలని సూచించారు. ఏ అధికారి అయినా తప్పు చేస్తే క్షమించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలంతా బాగుండాలనేదే తమ ఆకాంక్ష అని డిప్యూటీ సీఎం చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు రావాలని, పల్లెల్లో వెలుగులు నిండాలని కోరారు. ఇవన్నీ జరగాలంటే వైసీపీ ప్రభుత్వం పోవాల్సిన అవసరం ఉందని, ఆ

- మిగతా 2లో..

## టీడీపీ కూటమికే మద్యం షాపులు

**పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**



**అమరావతి-సూర్య వాస్తవం**

టిడిపి కూటమి పార్టీలకు చెందిన వారి సిండికేట్లు 3వేలకు పైగా మద్యం షాపులు దక్కించుకున్నాయని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో దీన్ని బట్టే చంద్రబాబు ప్రభుత్వ పారదర్శకత, నిష్పాక్షికత ఎంత గొప్పగా ఉందో అర్థమవుతోందనిపేర్కొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు , ఎంపిల కనుసన్నల్లోనే టెండర్ల ప్రక్రియ సాగిందని, సాధారణ ప్రజలకు షాపులు దక్కకుండా రాష్ట్ర వ్యాప్తంగా బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. పలు ప్రాంతాల్లో ప్రాణాలు పోతాయని కూడా హెచ్చరించారన్నారు. కూటమి నేతలను కాదని పొరపాటున ఎవరికైనా లాటరీలో షాపు వస్తే లైసెన్స్ ఇస్తారా? లేక 30శాతం శాతం కమిషన్ ఇస్తారా? లేకుంటే చస్తారా ?అంటూ బెదిరించారని ఆమె పేర్కొన్నారు. గత వైసిపి పాలనలో ఓన్లీ క్యాష్ అని గుడిని మింగేస్తే నేడు కూటమి ప్రభుత్వం గుడిని, గుడిలో లింగాన్ని కూడా మింగేస్తున్నారని వ్యాఖ్యానించారు.

## ఏపీలో పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణం

- వేగంగా అనుమతులిచ్చేందుకు ఈడీబీ పునరుద్ధరణ
- ఐటీ, కెమికల్, ఫార్మా, మెడికల్ పరికరాలకు కేంద్రంగా విశాఖ
- వరద విపత్తు వేళ స్టార్ట్‌పల సహకారం అమోఘం
- వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం
- యూఎస్-ఇండియా ఫోరం లీడర్‌షిప్ సమ్మిట్‌లో మంత్రి లోకేశ్

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

సంపద సృష్టించడం ద్వారా పేదరికంలో మగ్గుతున్న వర్గాలను పైకి తేవడం తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రధాని మోదీవికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణాన్ని కల్పించి, ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. సోమవారం, ఇక్కడ

- మిగతా 2లో..





సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# ప్రధాని మోడీని కలిసిన ఢిల్లీ సీఎం అతీశీ..

(మొదటిపేజీ తరువాయి)
ఆశిస్తున్నట్లు చెప్పారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి నివాసం కేటాయింపుపై లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాతో ప్రభుత్వానికి మాటల యుద్ధం నడుస్తున్న సమయంలో ముఖ్యమంత్రి ప్రధానితో సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రధాని నరేంద్రమోడీని కలిశానని ఎక్స్ వేదికగా సీఎం అతీశీ తెలిపారు.

# లిక్కర్ మాఫియా.. సిండికేట్ల అడ్డాగా రాష్ట్రం

(మొదటిపేజీ తరువాయి)
ప్రైవేటు వారికి, టిడిపి వారికి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. షాపులుపొందిన వారిలో ఎక్కువమంది తెలుగుదేశం నాయుకలేనని తెలిపారు. రానున్న ఐదేళ్లలో ధరలు పెంచి, అనుమతిచ్చిన డిస్టిలరీల ద్వారా అమ్మకాలు భారీస్థాయిలో పెంచి వేలకోట్ల రూపాయల అక్రమ రాబడికి ద్వారాలు తెరిచారని తెలిపారు. లిక్కర్ పాలసీ గొప్పదే అయితే రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు బెదిరింపులకు దిగారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.. కొత్త పాలసీలో ప్రభుత్వానికి ఆదాయం రాకుండా గండికొట్టారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 20 డిస్టిలరీల్లో 14 చంద్రబాబు హయాంలో వచ్చినవేనని తెలిపారు. ధరలపై నియంత్రణ ఎత్తేసి మాఫియాకు షాపులు అప్పగించారని పేర్కొన్నారు. ప్రభుత్వ దుకాణాల ద్వారా మద్యం అమ్మితే నియంత్రణ ఉంటుందని, ప్రస్తుత పాలసీలో నియంత్రణ అనేది లేకుండా పోతుందని తెలిపారు. లిక్కర్ షాపుల్లో పనిచేస్తున్న 15 వేలమంది రోడ్డున పడ్డారని, వారి గురించి పట్టించుకోవడం లేదని తెలిపారు. లిక్కర్ పాలసీ ప్రమాదకరమని, ప్రజల భవిష్యత్‌కు ప్రమాదమని తెలిపారు. మహిళల ఉసురు తగులుతుందని పేర్కొన్నారు. వీటిని సరిదిద్దుకోవాలని, లేనిపక్షంలో ప్రజల తరుపున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# నేడు తీవ్ర అల్పపీడనం

(మొదటిపేజీ తరువాయి)
మోస్తరు వర్షాలు పడతాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మరోవైపు.. బుధ, గురు వారాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. భారీ వర్షాలతో పొంగిపొర్లే వాగులు, కాలువలు, రోడ్లు , కల్వర్టులు, మ్యాన్ హోల్స్‌కు ప్రజలు దూరంగా ఉండాలని సూచించింది. బయట ఉన్నట్లయితే ఒరిగిన విద్యుత్ స్థంబాలు, తీగలు, చెట్లు, హోర్డింగ్స్ కింద ఉండకూడదని స్పష్టం చేసింది.. పాత బిల్డింగ్స్ వదిలి సురక్షిత భవనాల్లో ఉండాలని, వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్ల కింద, పోల్స్, టవర్స్ కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ ఓ ప్రకటనలో హెచ్చరించారు

# పరిపాలనలో చంద్రబాబు నాకు స్ఫూర్తి

(మొదటిపేజీ తరువాయి)
పార్టీని ఓడించేందుకు గట్టిగా కఅషి చేశామని చెప్పారు. చంద్రబాబు బలమైన నాయకత్వం వల్ల రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని అన్నారు. పరిపాలన వేరు, రాజకీయాలు వేరని చెప్పారు. 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు పవన్ శంకుస్థాపన చేశారు. సంక్రాంతి నాటికి రోడ్ల పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రచించామని ఆయన చెప్పారు. అందుబాటులో ఉన్న ఉపాధి నిధులతో బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు కూడా ముందుకొస్తున్నారని తెలిపారు. గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాల ప్రకారం పంచాయతీ పనులు కొనసాగుతాయన్నారు. రూ.4,500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల పనులు చేస్తున్నామని పవన్ కల్యాణ్ వివరించారు.

# అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)
రోడ్లను మూసివేయాలి' అని సీఎస్ ఆదేశించారు. విద్యుత్ సిబ్బంది 48 గంటల పాటు సెలవు పెట్టవద్దని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు.

# ఏపీలో పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణం

(మొదటిపేజీ తరువాయి)
తాజ్‌మహల్ హోటల్‌లో నిర్వహించిన యూఎస-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరం లీడర్ షిప్ సమ్మిట్‌కు ఆయన హాజరయ్యారు. సదస్సులో 'వేగవంతమైన ఆర్థిక, సామాజిక అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై లోకేశ్ మాట్లాడారు. "పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇచ్చేందుకు ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు(ఈడీబీ)ను పునరుద్ధరించాం. ప్రైవేటురంగ ప్రముఖులతో సలహా మండలి ఏర్పాటు చేశాం. సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ద్వారా అనుమతులు ఇచ్చే విధానాన్ని అమలుచేస్తున్నాం. రాష్ట్రంలో చేపట్టబోయే ప్రాజెక్టులు, అనుమతులకు సంబంధించి ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రతి వారం ఇన్వెస్టర్లకు సమాచారం ఇస్తున్నాం. వచ్చే ఐదు ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాల సాధించాలన్న మా లక్ష్యానికి దోహదపడేలా దేశంలోనే తొలిసారిగా నైపుణ్య గణన (స్కిల్ సెన్సస)కు శ్రీకారం చుట్టాం. ఏపీలో వేగంగా పారిశ్రామికాభివృద్ధిని సాధించేందుకు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ముందుకు సాగుతున్నాం. విశాఖపట్నాన్ని ఐటీ, కెమికల్, ఫార్మా, మెడికల్ పరికరాలకు కేంద్రంగా తీర్చిదిద్దుతాం. అతిపెద్ద తీర ప్రాంతం ఉన్నందున రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తున్నాం. రెన్యూవబుల్ ఎనర్జీ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, మెడికల్ డివైజ్, పెట్రో కెమికల్, ఫార్మా రంగాలకు పెద్దపీట వేస్తాం. 2029 నాటికి 72 గిగా వాట్స్ పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం.

**స్టార్టప్ ఆంధ్ర నినాదం ఓ ఆయుధం!**

వేగంగా మారుతున్న సాంకేతిక ప్రక్రియలో స్టార్టప్ ఆంధ్ర అనేది కేవలం నినాదం మాత్రమే కాదు, పరిపాలన విధానాన్ని సమూలంగా మార్చే ఓ అద్భుత ఆయుధం. విశాఖకు చెందిన స్టార్టప్ ఫ్లూయంట్ గ్రీడ్ అభివృద్ధి చేసిన యాక్టిలిజెన్స్ అనే ఫ్లడ్ మానిటరింగ్ సిస్టమ్ ఇటీవల వరద సహాయక బృందాలు త్వరితగతిన నిర్ణయం తీసుకునేందుకు ఉపయోగపడింది. బాధితులకు ఆహార సామాగ్రిని అందించడానికి వీలు కల్పించే ఆన్‌లైన్ వ్యవస్థ దీని ద్వారా ఏర్పాటైంది. హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ కేవలం 2 రోజుల్లోనే ఫ్లడ్ ఎన్యూమరేషన్ పోర్టల్‌ను అభివృద్ధి చేయడంలో సహాయం చేసింది. దీని ద్వారా బాధితుల గణన త్వరగా చేపట్టి, 15రోజుల్లోనే పరిహారం బదిలీ చేశాం. అంకురసంస్థల సాయంతో దోమలు, అంటు వ్యాధుల వ్యాప్తి జరగకుండా నీరు నిలిచిన ప్రాంతాలను గుర్తించడంతో పాటు అనలిటిక్స్ డ్యాష్‌బోర్డ్‌ను అభివృద్ధి చేశాం.

**మొబైల్ ఫోన్ ద్వారా 100రకాల సేవలు**

పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) వినియోగం ద్వారా మెరుగైన సేవలందిస్తాం. అమరావతిని ప్రపంచ స్థాయి ఏఐ రాజధానిగా తీర్చిదిద్దబోతున్నాం. ఫేజ్ -1లో 100 రకాల ప్రభుత్వ సేవలను ఫోన్ ద్వారా అందించబోతున్నాం. అమరావతిని గ్రీన్‌ఫీల్డ్ రాజధానిగా, రైతుల భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధంచేశాం" అని మంత్రి లోకేశ్ తెలిపారు.

**ట్రిలియన్ డాలర్ ఎకానమీయే లక్ష్యం**

ట్రిలియన్ డాలర్ల స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎసడీపీ) సాధించిన మొదటి మూడు రాష్ట్రాలలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం. అందుకోసం వచ్చే ఐదేళ్లలో 10 కీలకమైన రంగాలను గుర్తించాం. అమరావతి అభివృద్ధి, నదుల అనుసంధానం, మెరుగైన నీటి నిర్వహణ, ప్రజలు-పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పెంపొందించడం వంటి అంశాలపై దృష్టి సారించాం. మా ప్రభుత్వం పరిశ్రమలు, పర్యాటకం సేవా రంగాలను ప్రోత్సహిస్తోంది. పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేస్తోంది. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్, పునరుత్పాదక శక్తి, టెలీ కమ్యూనికేషన్స్, రసాయన తయారీ సబ్‌సెక్టార్లలో ప్రాధాన్యతలతో కొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తున్నాం. ప్రైవేటు రంగ సహకారంతో వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగ సృష్టి లక్ష్యంగా విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నాం.

# తిరుమలకు భారీ వర్షాల హెచ్చరిక

## అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి - టీటీడీ ఈఓ జె.శ్యామల రావు



**తిరుమల-సూర్య వాస్తవం:** తిరుపతికి భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని టీటీడీ ఈఓ జె.శ్యామల రావు ఆదేశించారు. విపత్తు నిర్వహణ ప్రణాళికపై టీటీడీ అడిషనల్ ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఆయన అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ 48 గంటల్లో తిరుపతిలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందనే వాతావరణశాఖ ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో అధికారులందరూ విపత్తును ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని కోరారు. 2021లో భారీ కొండ చరియలు విరిగి పడిన ఘటనతో టీటీడీ 700 పేజీల విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించిందన్నారు. ఈ ప్రణాళిక బాగుందనీ, మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. ఈఓ స్థాయిలో విపత్తుల నివారణ ఎగ్జిక్యూటివ్ కమిటీ, అడిషనల్ ఈఓ ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ సమన్వయ కమిటీ ఉందన్నారు. అగ్నిమాపక శాఖ, ఆరోగ్య శాఖ, విజిలెన్స్ విభాగం, ఇతర కీలకమైన శాఖల విభాగాధిపతులు, తమ సిబ్బందితో డిజాస్టర్ మేనేజ్మెంట్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొండ చరియలపై ప్రత్యేక నిఘా ఉంచాలనీ, ఘాట్ రోడ్లలో ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ శాఖ విద్యుత్తు అంతరాయ పరిస్థితిల్లో జనరేటర్లు నడపడానికి ముందస్తు జాగ్రత్తగా తగినంత డీజిల్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఐటీ విభాగం భక్తులకు వసతి, దర్శనం, ప్రసాదాల కార్యాకలాపాలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే చర్యల్లో భాగంగా వైద్య శాఖ అంబులెన్సు లను అందుబాటులో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంజనీరింగ్ విభాగం డ్యామ్ గేట్లను పర్యవేక్షించాలనీ, ఘాట్ రోడ్డులలో జేసీబీ, ట్రక్కులు, ట్రాక్టర్లు తగిన సిబ్బందిని సంసిద్ధంగా ఉంచుకుని సమాయత్తంగా ఉండాలని చెప్పారు.

ట్రాఫిక్ పోలీసులు ఇంజినీరింగ్ సిబ్బందితో సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే అగ్ని మాపక సిబ్బంది వేగంగా స్పందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రజా సంబంధాల విభాగం వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎస్వీబీసీ, మీడియా, టీటీడీ సోషియల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ భక్తులను అప్రమత్తం చేయాలని సూచించారు. సమావేశంలో టీటీడీ జేఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, సిఈ సత్య నారాయణ, ఇతర విభాగాధిపతులు, జిల్లా పోలీసు , రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుడు శీనును కఠినంగా శిక్షించాలి

## - బాధితురాలు యాంకర్ కావ్యశ్రీ డిమాండ్




రాజమహేంద్రవరం-సూర్య వాస్తవం

మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్ ముఖ్య అనుచరుడు, వైసిపి ట్రేడ్ యూనియన్ నాయకుడు ఎన్‌వి.శ్రీనుని కఠినంగా శిక్షించాలని యాంకర్ కావ్యశ్రీ డిమాండ్ చేశారు. అప్పుగా ఇచ్చిన సొమ్మును తిరిగి అడిగినందుకు ఎన్‌వి.శ్రీను తనపైనా, తన తండ్రి నాగరాజుపైనా దాడి చేశాడని బాధితురాలు తెలిపింది. ప్రెస్ క్లబ్‌లో తెలుగు మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, నగర మహిళ కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ తదితరులతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్‌వి.శ్రీనివాస్ తనయుడు అభిలాష్‌కు మూడేళ్ల క్రితం రూ.3లక్షలు నగదు అప్పుగా ఇచ్చానని తెలిపారు. అవి తిరిగి ఇవ్వాలని 30 సార్లకు పైగా వారి చుట్టూ తిరిగామన్నారు. నగదు ఇవ్వాలని గట్టిగా అడిగానని తనపైన తన తండ్రి నాగరాజుపై దాడి చేశారని వాపోయారు. ఇదే విషయమై మాజీ ఎంపీ భరత్‌తో కూడా పలుమార్లు మాట్లాడానని తెలిపారు. అయినా స్పందించలేదన్నారు. దాడిపై ప్రకాశం నగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్తే, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తిరిగి తమపైనే కేసు పెట్టాలంటూ ఒత్తిడి తెచ్చారన్నారు. మాలే విజయలక్ష్మి, కోసూరి చండీప్రియ మాట్లాడుతూ ఎన్‌వి.శ్రీను అహం తగ్గేలా పోలీసులు శిక్షించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. బాధితురాలికి తెలుగు మహిళలమంతా మద్దతుగా ఉంటామని తెలిపారు. ఈ విషయమై హోం మంత్రి అతనితను కలుస్తామన్నారు. ఈ సమావేశంలో తెలుగు మహిళలు బోను ఈశ్వరి, శ్రీలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో రద్దీ ట్యాక్స్...




న్యూఢిల్లీ-సూర్య వాస్తవం

దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. మరీ ముఖ్యంగా దేశ రాజధాని దిల్లీలో ప్రజలు చాలా కాలంగా రద్దీ రోడ్లతో ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినా ఇప్పటివరకు పెద్దగా పరిష్కారం దక్కలేదు. ఈ నేపథ్యంలో దిల్లీ ప్రభుత్వం 'ట్యాక్స్' ఆలోచనతో ముందుకొచ్చింది. ఈ 'దిల్లీ కంజెషన్ ట్యాక్స్' ప్రకారం.. రద్దీ సమయంలో, ఎంపిక చేసిన రోడ్డు మీద మీరు ప్రయాణిస్తే అదనంగా- కొత్త ట్యాక్స్ కట్టాల్సి వస్తుంది! ఇలా చేస్తే, ట్రాఫిక్ తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. రద్దీ సమయాల్లో నిర్దేశిత రహదారులను ఉపయోగించినందుకు డ్రైవర్లకు ఛార్జీలు వసూలు చేసే వ్యూహాన్ని రూపొందిస్తున్నామని రవాణా శాఖ ప్రత్యేక కమిషనర్ షహజాద్ ఆలం తెలిపారు. రవాణా నిర్వహణకు కొత్త నిధుల కేటాయింపు జరుగుతోంది. మేము పనిచేస్తున్నదాన్ని 'రద్దీ ధర(కంజెషన్ ప్రైజింగ్)' అని పిలుస్తున్నాము," అని ఆలం చెప్పారు. ఇందుకోసం ప్రయోగాత్మకంగా దిల్లీ సరిహద్దుల్లోని 13 కీలక ప్రాంతాలను గుర్తించి పైలట్ ప్రాజెక్ట్ను చేపట్టారు. దిల్లీలో సదరు "రద్దీ పన్ను" ప్రతిపాదన కొత్త విషయం కాదు. 2018లో అప్పటి లెఫ్టినెంట్ గవర్నర్ అనిల్ బైజాల్ తొలిసారి ఈ ప్రతిపాదన చేశారు. రద్దీ సమయాల్లో ట్రాఫిక్ అధికంగా ఉండే రోడ్లపైకి ప్రవేశించే వాహనాలకు ఛార్జ్ వసూలు చేయాలని ఆయన ప్రతిపాదించారు. ట్రాఫిక్ని సులభతరం చేయడం, కాలుష్యాన్ని తగ్గించడం ఈ ప్రయోగం ముఖ్య లక్ష్యం. నాడు.. ప్రభుత్వం నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు, ఈ విధానాన్ని అమలు చేయడానికి ముందు ప్రజల అభిప్రాయాన్ని కోరుతామని బైజల్ పేర్కొన్నారు. ఐటీఓ కూడలి, మెహ్రౌలి-గుర్గావ్ రోడ్డు సహా 21 హై ట్రాఫిక్ ప్రాంతాలను పన్నుకు అవకాశం ఉన్న ప్రాంతాలుగా ఆ సమయంలో దిల్లీ ప్రభుత్వం గుర్తించింది. 2017లో పార్లమెంటరీ కమిటీ కూడా రాజధానిలో రద్దీగా ఉండే ప్రాంతాలపై టోల్ విధించాలని సిఫార్సు చేసింది. బెంగళూరులో జనసాంద్రత ఎక్కువగా ఉండే రోడ్లపై ట్రాఫిక్ని తగ్గించడానికి 'రద్దీ పన్ను' విధించాలని అధికారులకు ఇటీవలే ఒక నివేదిక సూచించింది. కర్ణాటక దశాబ్దం - 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి రోడ్ మ్యాప్ అనే శీర్షికతో కర్ణాటక ప్రణాళికా విభాగం, పరిశ్రమ బృందం ఇచ్చిన నివేదిక, రద్దీ సమయాల్లో నగరంలోకి ప్రవేశించే మినహాయింపు లేని వాహనాల నుంచి పన్ను వసూలు చేయడానికి ప్రస్తుత ఫాస్టాగ్ వ్యవస్థను ఆ నివేదిక ఉపయోగించాలని సూచించింది. ప్రజారవాణాను మెరుగుపరచడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, జీవన నాణ్యతను పెంచడానికి ఈ ఆదాయాన్ని ఉపయోగించవచ్చని తెలిపింది. సింగపూర్, లండన్, స్టాక్హోమ్ వంటి నగరాలు ట్రాఫిక్ని నిర్వహించడానికి, రద్దీని తగ్గించడానికి ఇలాంటి పన్నులను విజయవంతంగా అమలు చేశాయి. మరి ఈ కంజెషన్ ట్యాక్స్ మీద మీ ఒపీనియన్ ఏంటి? ఇది అమల్లోకి వస్తే ప్రజలపై మరింత భారం పడినట్టు అవుతుందా? లేక నిజంగానే ట్రాఫిక్ కంట్రోల్ అవుతుందా?.

# అసంపూర్తి ప్రాజెక్టులు పూర్తి చేద్దాం: సీఎం

**అమరావతి-సూర్య వాస్తవం**

వచ్చే ఏడాది నవంబరు నాటికి కొత్త డయాఫ్రం వాల్ నిర్మా ణం పూర్తిచేయాలని రాష్ట్ర జల వనరుల శాఖ లక్ష్యం నిర్దేశించుకుంది. సోమవారం విజయవాడ ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలో ఆ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రాజెక్టుపై సమీక్షించారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, సలహాదారు-ఈఎన్‌సీ ఎం.వెంకేశ్వరరావు, మేఘా ఇంజనీరింగ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. అధికారులు వెల్లడించిన సమాచారం ప్రకారం.. కొత్త వాల్ డిజైన్లను ఆఫ్రయ్ సంస్థ రూపొందించింది. వీటిని బుధవారం(16న) పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ)కు అందజేస్తా రు. ఈ డిజైన్లపై వచ్చే నెల 6 నుంచి పదో తేదీ దాకా నిర్వహించే వర్క్‌షాపులో సమీక్షిస్తారు. డయాఫ్రం వాల్ నిర్మాణంలో కాంక్రీట్-ప్లాస్టిక్ మిశ్రమం వినియోగంపై ఐఐటీ-తిరుపతి పరిశీలిస్తోంది. వచ్చే నెల 15 నాటికి యంత్ర సామగ్రిని కాంట్రాక్టు సంస్థ సిద్ధం చేస్తుంది.

మొదటి ట్రెంచ్ కట్టర్ పనులు వచ్చే నెల 1న, రెండో ట్రెంచ్ కట్టర్ పనులను 2025 జనవరి 1న, మూడో ట్రెంచ్ కట్టర్‌ను జనవరి 21వ తేదీన ప్రారంభించాలని నిర్ణయించారు. 90,000 టన్నుల ఇసుక ఇప్పటికే అందుబాటులో ఉంది. అలాగే ఈ నెల 14 నుంచి వచ్చే నెల 14 దాకా వైబ్రో కంపాక్షన్ పనులు చేపడుతున్నట్లు కాంట్రాక్టు సంస్థలు వెల్లడించాయి. ఎర్త్ కమ్ రాక్‌ఫిల్(ఈసీఆర్‌ఎఫ్) డ్యాం నిర్మాణం చేపట్టే ప్రాంతంలో బంక మట్టి స్థాయిపై పరిశోధనలు నిర్వహిస్తారు.

**వంద కోట్ల లోపు ఖర్చయ్యేవి చేద్దాం**

అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టంచేశారు. రూ. 100 కోట్లలోపు ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులన్నిటినీ తొలుత పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కొత్త టెండర్లను పిలవాలన్నారు. సోమవారం జలవనరుల శాఖపై సమీక్షించారు. మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడారు. వరదల నిర్వహణపై ముందస్తు ప్రణాళికతో అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారని చెప్పారు.

ఇన్‌ఫ్లోను ఎప్పటికప్పుడు అంచనా వేసి, వర్షపు నీటిని ఒడిసిపట్టి, ప్రాజెక్టులు, రిజర్వాయ ర్లు, చెరువుల్లోకి మళ్లించేలా చూడాలని సూచించారని తెలిపారు. వాతావరణ మార్పుల వల్ల 30 రోజుల్లో కురిసే వర్షం 3 గంటల్లోనే కురుస్తున్నందున అందు కు తగ్గట్టుగా నీటి నిర్వహణ చేపడతామన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in


## సంపాదకీయం

# కర్ణాటక సీఎం మార్పు తప్పదా..!

కర్ణాటక రాజకీయాలు కూడా నాటకాలను మరిపిస్తుంటాయి. పార్టీలు ఏవైనా ముఖ్యమంత్రి పాత్రలు మారుతుంటాయి. గత రాజకీయ చరిత్ర పరిశీలిస్తే గత నాలుగు దశాబ్దాల్లో రెండేళ్లు తక్కువగా ప్రతి కొత్త ప్రభుత్వం అలజడులతోనే బాధ్యతలు స్వీకరించడం పరిపాటి. అవినీతి ఆరోపణలు, రాజకీయ అస్థిరత, నాయకత్వానికి సవాళ్లు, తదితర అంశాలు అస్తవ్యస్థ పాలనకు దారి తీస్తున్నాయి. ఓటర్ల నుంచి స్పష్టమైన తీర్పును సాధించినప్పటికీ సిద్దరామయ్య 16 నెలల ప్రభుత్వం అనేక విధాలైన సవాళ్లు, ఒడిదుడుకులకు గురవుతోంది. 1980 అప్పటి రామకృష్ణ హెగ్డే ప్రభుత్వానికీ ఇదే గడ్డు పరిస్థితి ఎదురైంది. ఆ తరువాత 1989 94 మధ్య ఐదేళ్లలో ముగ్గురు కాంగ్రెస్ ముఖ్యమంత్రులు మారారు. ఇది జనతాదళ్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి దారి చూపించింది. మళ్లీ 199499 మధ్యకాలంలో చీలికలు తలెత్తాయి. తరువాత ఎస్ఎం క్రిష్ణ సారథ్యంలో 1999 నుంచి 2004 వరకు కాంగ్రెస్ పాలనా కాలంలో కన్నడ కంఠీరవగా పేరొందిన నటుడు రాజ్‌కుమార్‌ను గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ కిడ్నాప్ చేయడం ప్రభుత్వానికి అప్రదిష్ట తెచ్చిపెట్టింది. ఆ తరువాత బిజెపి సంకీర్ణ ప్రభుత్వం 2004 నుంచి 2008 వరకు పగ్గాలు చేపట్టినా అస్థిరతకు గురై ముగ్గురు ముఖ్యమంత్రులు మారారు. 2008 నుంచి 2013 వరకు ఇండిపెండెంట్ల మద్దతుతో మనుగడ సాగించింది. 2013 నుంచి 2018 వరకు సిద్దరామయ్య నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మరో ఐదేళ్లు సంకీర్ణ ప్రభుత్వంతో ముగ్గురు ముఖ్యమంత్రులు పీఠమెక్కవలసి వచ్చింది. 2018 నుంచి 2023 వరకు మార్పులు కొనసాగాయి. ఇప్పుడు అదే చరిత్ర మళ్లీ తిరిగి రాయవలసిన సంకేతాలు కనిపిస్తున్నాయి. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ భూమి కేటాయింపు కుంభకోణంలో ముఖ్యమంత్రి సిద్ద రామయ్య కూరుకుపోవడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కష్టాలు ఎదురవుతున్నాయి. ముద్దాయిగా ప్రభుత్వం ప్రజల ముందు తలవంచాల్సి వస్తోంది. రాష్ట్ర నాయకత్వ మార్పు విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకోడానికి కొంత సమయం పడుతుందని పార్టీలోని కొందరు చెబుతున్నారు. ఈలోగా అనేక ఊహాగానాలు పుట్టుకొస్తున్నాయి. ఈ సమయంలో ప్రతిపక్షాల ఒత్తిడికి తలొగ్గిందన్న అభిప్రాయం రాకూడదని కాంగ్రెస్ అధిష్ఠానం స్పష్టమైన విధానంతో ఉంటోంది. సుస్థిర ప్రభుత్వం అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ప్రయత్నిస్తోంది. అయినా ప్రభుత్వాన్ని కలవరపెడుతున్న అంతర్గత సవాళ్లను ముందు పరిష్కరించడం తక్షణ కర్తవ్యం. ప్రస్తుత ముఖ్యమంత్రి గౌరవప్రదంగా తప్పుకోవడం మొదట జరగాలి. రెండవ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సిద్దరామయ్య ఇదివరకటి నాయకుల కన్నా కాంగ్రెస్ రాజకీయాల్లో తన ప్రత్యేక శైలిని కనబరిచారు. ఆయన వెనుకబడిన వర్గాల్లో అహింద (కన్నడ మైనార్టీ వర్గాలకు, వెనుకబడిన తరగతులకు, దళితులకు సంకేతం) నాయకుడు. రాజకీయంగా బడుగు వర్గాలనన్నిటినీ ఒకే తాటిపైకి తీసుకురాగల సమర్థుడు. అందుకనే జాతీయ స్థాయిలో కాంగ్రెస్ ఆయనపై కచ్చితమైన అంచనా వేసింది. ఇవే అంశాలు మళ్లీ ఆయన 2023లో ముఖ్యమంత్రిగా రావడానికి దోహదం చేశాయి. అయితే గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న రాజకీయ పరిణామాలు సిద్దరామయ్య ఉనికికి దెబ్బతీశాయి. కాంగ్రెస్ అధిష్ఠానం ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు అత్యంత జాగ్రత్తగా వ్యూహాన్ని అమలు చేయడం అవసరం. డిప్యూటీ సిఎం డికె శివకుమార్ రేసులో లేకుండా అసలైన వారసుడుగా తనకు తాను భావించుకుంటున్నారు. పార్టీ అధిష్టానం తననే ఎంపిక చేస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. రాష్ట్రంలో మరికొందరు కాంగ్రెస్ నాయకులు కూడా తాము ముఖ్యమంత్రి పదవికి అర్హత కలిగిన గట్టి అభ్యర్థులమన్న ఆశల పల్లకీలో ఊరేగుతున్నారు. ఈ విషయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఖరి కీలకమవుతుంది. అధికార కాంగ్రెస్ తనకు తానే ఏమీ చేయలేని సందిగ్ధంలో పడితే, దీన్ని అవకాశంగా తీసుకుని ప్రధాన విపక్షం బిజెపి, అసెంబ్లీలో బలబలాల్లో చీలిక తీసుకురాడానికి ఎత్తుగడలు వేయవచ్చు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సంభవించిన ఓటమి నుంచి బిజెపి ఇంకా కోలుకోలేదు. లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లను బిజెపి సాధించగలిగినా 2019 నాటి ఫలితాలతో పోలిస్తే ఆమేరకు అంతగా రాలేనట్టే. రాష్ట్ర బిజెపిలో వర్గరాజకీయాలు బాహాటంగానే బయటపడుతున్నాయి. బిజెపి కేంద్ర నాయకత్వం ఇందులో జోక్యం చేసుకుని మధ్యవర్తిత్వం వహించడానికి ఇష్టపడటం లేదు. మరో ముఖ్య విషయం జెడిఎస్‌తో పొత్తు రాష్ట్ర బిజెపికి సంకటంగానే తయారైంది.

# గవర్నర్ గిరి కోసం నల్లారి...

**తిరుపతి-సూర్య వాస్తవం**



నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పరిచయం అక్కరలేని పేరు. ఆయన అతి కొద్ది కాలమే ముఖ్యమంత్రిగా పనిచేసినా ఉభయ రాష్ట్రాల్లో ప్రజలందరికీ సుపరిచితమే. ఎందుకంటే రాష్ట్ర విభజన జరిగిన సమయంలో తెలంగాణ వాదులకు విలన్ గా, ఆంధ్రప్రదేశ్ వాసులకు హీరోగా నిలిచిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఇప్పుడు దశాబ్దకాలం తర్వాత రాజకీయ మనుగడ కోసం తంటాలు పడుతున్నారు. పార్టీలు మారినా ప్రయోజనం లేదు. రాష్ట్ర విభజన తర్వాత సొంత పార్టీని పెట్టుకున్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని ఏపీ ప్రజలకు కూడా ఆదరించలేదు. లాస్ట్ బాల్ సిక్స్ కొడతా అంటూ బీరాలు పలికిన నల్లారికి చివరకు రాజకీయంగా ఆశాభంగమే ఎదురయింది.. రాహుల్ గాంధీ సమక్షంలో పార్టీలో చేరారు. తర్వాత కాంగ్రెస్ లో ఆయన ఇమడ లేకపోయారు. మొన్నటి ఎన్నికలకు ముందు భారతీయ జనతా పార్టీలోకి మారారు. ఈసారైనా ఫేట్ మారుతుందని ఆయన గట్టిగా విశ్వసించారు. ఎందుకంటే 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు కుదిరింది. దీంతో రాజంపేట పార్లమెంటు సభ్యుడిగా ఆయన బీజేపీ తరుపున బరిలోకి దిగారు. ఎంత మంది ప్రచారం చేసినా ఆయన గెలుపును సాధించలేకపోయారు. మళ్లీ రాజకీయాలకు దూరంగానే నిలిచిపోయారు. ఆయనకు ఎందుకో పాలిటిక్స్ కలసి రావడం లేదనిపిస్తుంది.. కానీ తాజాగా ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలవడంపై కూడా పెద్దయెత్తున ఏపీ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. అసలు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చంద్రబాబును కలవాల్సిన అవసరం ఏంటి? ఇద్దరి మధ్య ఖచ్చితంగా ఏపీ రాజకీయాలపైనే చర్చ జరిగి ఉంటుంది. అందులో ఎలాంటి అనుమానాలకు తావులేదు. ఎందుకంటే ఒకనాడు బద్ధశత్రువులుగా, అసెంబ్లీలో ఒకరిపై ఒకరు విమర్శించుకున్న ఈ నేతలిద్దరూ ఒక చోట చేరి మాట్లాడుకున్నారంటే అందులో పెద్ద మర్మమే ఉంటుంది. ఊరికే కలవరు మహానుభావులు అన్నట్లు వీరిద్దరి సమావేశం తర్వాత ఏపీ రాజకీయాల్లో అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయిఆంధ్రప్రదేశ్ నుంచి త్వరలో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. అందులో ఒకటి తనకు ఇవ్వాలని నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చంద్రబాబును కోరినట్లు తెలిసింది. పదవి కోసం పదేళ్లుగా పరితపిస్తున్న నల్లారి చంద్రబాబుతో ఆఖరి ప్రయత్నం చేశారంటారు. బీజేపీ కోటాలో తనకు రాజ్యసభ పదవి ఇస్తే పుంగనూరులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి చెక్ పెట్టగలనని చెప్పినట్లు తెలిసింది. అయితే చంద్రబాబు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చేసిన ప్రతిపాదనపై ఎలా రియాక్ట్ అయ్యారో తెలియదు కానీ, సోషల్ మీడియాలో మాత్రం బీజేపీకి కేటాయిస్తే మాత్రం నల్లారికి ఇచ్చే విధంగా ఒప్పందం కుదిరినట్లు వార్తలు వస్తున్నాయి. మరొక ప్రచారం కూడా నడుస్తుంది. ఏపీ మంత్రి వర్గంలో ఒకరికి ఛాన్స్ ఉంది. చిత్తూరు జిల్లాలో మంత్రి పదవి ఎవరికీ దక్కలేదు. దీంతో మంత్రివర్గంలో తన సోదరుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి చోటు కల్పించాలని ఆయన కోరినట్లు తెలిసింది. మరి ఏం జరుగుతుందన్నది చూడాల్సి ఉంది.

# బీజేపీకి దూరంగా జగన్

**విజయవాడ-సూర్య వాస్తవం**



వైఎస్ జగన్ ఆలోచనల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. బీజేపీ వాడుకుని వదిలేసే రకం అన్న నిర్ణయానికి వచ్చారు. నాడు చంద్రబాబు, నేడు తాను బీజేపీ దెబ్బకు బలయిపోయానని వైఎస్ జగన్ గట్టిగా విశ్వసిస్తున్నారు. అందుకే ఆయన స్వరం ఇటీవల కాలంలో మారుతుంది. ఆయనతో పాటు వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి లాంటి వాళ్లు కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ?కి వ్యతిరేకంగా కామెంట్స్ చేస్తున్నారు. దీన్ని బట్టి బీజేపికి దూరమవ్వాలన్న ఆలోచనలో ఉన్నట్లే కనపడుతుంది. జగన్ మాటలను బట్టి అది సులువుగా అర్థమవుతుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తనకు అన్యాయం చేసిందన్న ధోరణిలో జగన్ ఉన్నారు. నిజానికి జగన్ ఎప్పుడూ బీజేపీతో ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకోలేదు. అలాగని వ్యతిరేకించలేదు. 2014లో జగన్ ను తమ పార్టీతో పొత్తు పెట్టుకోవాలని జగన్ ను ఆ పార్టీ నేతలు కోరారని అప్పట్లో అనేక కథనాలు కూడా వచ్చాయి. కానీ మాత్రం 2014, 2019, 2024 ఎన్నికల్లో బీజేపీతో ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకోలేదు. కాకుంటే 2019 ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయిన తర్వాత తన పార్టీ బీజేపీ కేంద్రంలో ప్రవేశ పెట్టిన ప్రతి బిల్లుకు మద్దతు తెలిపింది. ఇండియా కూటమికి దూరంగానే జగన్ నాటి నుంచి నిలిచారు. కాంగ్రెస్ తనను అక్రమ కేసులు పెట్టి జైలులో వేశారన్న ఏకైక కారణంతో ఆ పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు. పైగా రాష్ట్ర విభజనకు కాంగ్రెస్ కావడం, వ్యతిరేకత ప్రజల్లో ఉండటంతో దాని దరి చేరలేదు. 2024 ఎన్నికలలో జగన్ చాలా హోప్స్ పెట్టుకున్నారు. తాను అమలు చేసిన సంక్షేమ పథకాలు తనను గట్టెక్కిస్తాయని గట్టిగా విశ్వసించారు. అస్సలు టీడీపీతో బీజేపీ పొత్తు పెట్టుకోదని కూడా నమ్మారు. కానీ బీజేపీ, జనసేన, టీడీపీ పొత్తు కుదిరింది. అయినా జగన్ ఒంటరిగానే పోటీ చేశారు దారుణంగా ఓటమి పాలయ్యారు. ఎంత కాన్ఫిడెంట్ గా ఉన్నారంటే జగన్ ఎన్నికల కౌంటింగ్ కు ముందు దేశంలోనే వైసీపీ రికార్డు స్థాయిలో విజయం సాధిస్తుందని చెప్పారు. అంత కాన్ఫిడెంట్ గా ఉన్న జగన్ కు ఫలితాల తర్వాత దిమ్మతిరిగిపోయింది. తన ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఎందుకు వచ్చిందో ఆయనకు అర్థం కాలేదు. అందుకు ఈవీఎంలు కారణమని, పరోక్షంగా బీజేపీ కూడా కొంత తోడ్పడిందని జగన్ నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలోనే హస్తిన స్థాయిలో తనకు ఏదో ఒక ఆసరా అవసరమని జగన్ భావిస్తున్నట్లుంది. అందుకే ఇండియా కూటమితో చెలిమికి సిద్ధమయినట్లే కనపడుతుంది. అయితే నేరుగా పొత్తు పెట్టుకునే అవకాశం లేకపోయినా మద్దతును పరోక్షంగా ఇవ్వాలని భావిస్తున్నట్లుంది. అందుకే హర్యానా ఎన్నికల ఫలితాలపై ఈవీఎంల తీరు వల్లనే అంటూ కాంగ్రెస్ చేస్తున్న విమర్శలకు జగన్ కూడా మద్దతు తెలిపారంటున్నారు. దేశంలో మోదీ ప్రభ తగ్గి, ఇండియా కూటమి బలం పెరుగుతుండటం కూడా టోన్ ఛేంజ్ కావడానికి ఒక కారణమని వైసీపీ నేతలు చెబుతున్నారు. అయితే కాంగ్రెస్ తో నేరుగా పొత్తుకు దిగకపోయినా హస్తం పార్టీకి స్నేహ హస్తం అందించే అవకాశాలున్నాయన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## అత్తాకోడలిపై సామూహిక అత్యాచారంలో మైనర్లు

**అనంతపురం-సూర్య వాస్తవం:** శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలంలో అత్తాకోడలిపై సామూహిక అత్యాచారం ఘటనలో పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ముగ్గురు మైనర్లు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిని ఓ రహస్య ప్రదేశంలో ఉంచి విచారిస్తున్నారు. చిలమత్తూరు మండలంలో అత్తాకోడలిపై సామూహిక అత్యాచారం కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ కేసులో హిందూపురానికి చెందిన నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వీరిని ఓ రహస్య ప్రదేశంలో ఉంచి విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. వీరు చిల్లర దొంగతనాలు చేసే ముఠాగా పోలీసులు గుర్తించారు. మండలంలోని ఓ గ్రామంలో అత్తాకోడలిపై గుర్తుతెలియని దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితులకు హిందూపురం ప్రభుత్వం ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. బాధితులను మంత్రి సవిత పరామర్శించారు. ఈ దారుణంపై సీఎం చంద్రబాబు చాలా సీరియస్ అయ్యారని, సీఎం వారి ఆదేశాలతో 24 గంటల్లోనే నిందితులను పోలీసులు పట్టుకోగలిగారన్నారని మంత్రి సవిత తెలిపారు. నిందితుల కోసం పోలీసులు నాలుగు టీమ్ గాలించి అదుపులోకి తీసుకున్నాయన్నారు. మరికొన్ని గంటల్లో నిందితులను బయటపెడతామన్నారు. ఈ ఘటనలో ఆరుగురి ప్రమేయం ఉందని, వారిలో ముగ్గురు మైనర్లు కూడా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. చిలమత్తూరు మండలంలోని ఓ గ్రామంలో దసరా పండుగ పూట దారుణ జరిగింది. గుర్తుతెలియని దుండగులు అత్తాకోడళ్లపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. నిర్మాణంలో ఉన్న ఓ పేపర్ మిల్లులో కర్ణాటకకు చెందిన ఓ కుటుంబం యజమాని వాచ్‌మన్ పనిచేస్తున్నారు. ఇతర కుటుంబ సభ్యులు ఇతర పనులు చేస్తున్నారు. శనివారం తెల్లవారుజామున రెండు బైక్‌లపై వచ్చిన దుండగులు, కొడవలితో బెదిరించి అత్తాకోడలిపై ఘాతుకానికి పాల్పడ్డారు. తండ్రీకొడుకులను బెదించి ఇద్దరు మహిళలపై దారుణానికి పాల్పడ్డారు. కర్ణాటకలో బళ్లారికి చెందిన ఓ కుటుంబం చిలమత్తూరు పేపర్ మిల్లులో పనిచేసేందుకు ఐదు నెలల క్రితం ఇక్కడికి వచ్చింది. నిర్మాణంలో ఉన్న పేపర్ మిల్లు వద్దే ఉంటూ పనులు చేసుకుంటున్నారు. అయితే శనివారం తెల్లవారుజామున... కొందరు దుండగులు బైక్ లపై వచ్చి తండ్రీకొడుకులను కొడవలితో బెదిరించి, అత్తాకోడలిపై అత్యాచారం చేశారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం అయ్యింది. నిందితులను త్వరగా పట్టుకోవాలని సీఎం చంద్రబాబు పోలీసులను ఆదేశించారు. ఈ కేసులో ఇప్పటికే ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.

# ఎన్టీఆర్ తరహాలో పవన్

**విజయవాడ-సూర్య వాస్తవం**



జనసేన అధినేత పవన్ ప్రభావం దేశవ్యాప్తంగా ఉంది. ముఖ్యంగా సినీ రంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చేవారికి ఆయన ఒక రోల్ మోడల్ గా కనిపిస్తున్నారు. అందుకే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న సినీ నటులు పవన్ కళ్యాణ్ ను కలిసి రాజకీయ నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాజాగా విలక్షణ నటుడు షియాజీ షిండే పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. మహారాష్ట్రలోని నేషనల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొద్ది రోజుల కిందట పవన్ కళ్యాణ్ ను షిండే కలిశారు. కీలక చర్చలు జరిపారు. పవన్ సనాతన ధర్మ పరిరక్షకు మద్దతు తెలిపారు. ఆలయాల్లో దేవుడి దర్శనం చేసుకునే భక్తులకు మొక్కలు ఇవ్వాలన్న ప్రతిపాదన పెట్టారు. మహారాష్ట్రలో తాను ఓ 3 ఆలయాల్లో అదేవిధంగా మొక్కలు అందించిన విషయాన్ని పవన్ కు తెలియజేశారు. దీనిపై పవన్ సానుకూలంగా స్పందించారు. పవన్ సనాతన ధర్మ పరిరక్షణ అంశాన్ని వ్యతిరేకించారు మరో నటుడు ప్రకాష్ రాజ్. కానీ షిండే మాత్రం ఆహ్వానించారు. నిర్మాణాత్మకమైన సూచనలు చేశారు. అయితే పవన్ ను కలిసిన తర్వాత.. ఆయన నేషనల్ కాంగ్రెస్ పార్టీలోకి ఎంట్రీ ఇవ్వడం విశేషం. మహారాష్ట్రలో శివసేన- ఎన్సిపి- బిజెపి భాగస్వామ్య ప్రభుత్వం నడుస్తోంది. ఈ క్రమంలో బిజెపి భాగస్వామ్య పార్టీ అయినా ఎన్సీపీలో షిండే చేరడం వెనుక పవన్ ఉన్నారని ప్రచారం సాగుతోంది. అయితే పవన్ నందమూరి తారక రామారావును గుర్తు చేస్తున్నారన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. సినీరంగంలో ఉన్న ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేశారు. కేవలం 9 నెలల్లోనే ఉమ్మడి ఏపీలో అధికారంలోకి రాగలిగారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ ఏలుబడిలో ఉన్న ఏపీని తెలుగుదేశం పార్టీ హస్తగతం చేసుకుంది. దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీలకు దిక్సూచిగా మారింది. వ్యాప్తంగా ఉన్న అనేక చిత్ర పరిశ్రమలకు ఎన్టీఆర్ ఆదర్శంగా మారారు. తమ రంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చి సక్సెస్ సాధించిన ఎన్టీఆర్ ను అన్ని చిత్ర పరిశ్రమలు మనస్ఫూర్తిగా అభినందించాయి. ఎన్టీఆర్ ను స్ఫూర్తిగా తీసుకొని చాలామంది సినీనటులు రాజకీయాల్లోకి వచ్చారు. మరికొందరు రాజకీయ పార్టీలు స్థాపించారు. కానీ ఎన్టీఆర్ స్థాయిలో రాణించలేకపోయారు. తమిళనాడులో సైతం సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు రాజకీయాల్లో రాణించడం సర్వసాధారణం. అయితే ఏపీలో మాత్రం ఎన్టీఆర్ తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చారు. అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎంతోమంది నటులు రాజకీయాల్లోకి వచ్చి పదవులు చేపట్టారు. ప్రజాసేవ కోసం ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించేవారు ఎన్టీఆర్. ఇప్పుడు అదే పరిస్థితి పవన్ లో కనిపిస్తోంది. ఎన్నికల్లో పోటీ చేసిన 21 అసెంబ్లీ సీట్లతో పాటు రెండు పార్లమెంట్ స్థానాల్లో జనసేన విజయం సాధించింది. శత శాతం విక్టరీతో అందరినీ ఆకర్షించగలిగారు. అందుకే దేశం యావత్తు చిత్ర పరిశ్రమలకు చెందిన వ్యక్తులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. అటువంటి వారంతా పవన్ ను కలిసేందుకు ఇష్టపడుతున్నారు. అందులో భాగంగానే షియాజి షిండే పవన్ ను కలిసినట్లు వార్తలు వస్తున్నాయి. మొత్తానికి అయితే ఎన్టీఆర్ తరువాత దేశవ్యాప్తంగా ఆకర్షించడంలో పవన్ కళ్యాణ్ ముందంజలో ఉండడం విశేషం.

# తక్షణం పూడికతీత పనులు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**- నగరంలో క్షేత్రస్థాయికి వెళ్లి నడిమి వంక, మరువ వంకల్లో పూడికతీత పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**అనంతపురంబ్యూరో-సూర్య వాస్తవం:** భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అనంతపురం నగరంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. నడిమి వంక, మరువ వంకలలో పూడికతీత పనులను తక్షణమే చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు భారీ వర్షాల దృష్ట్యా అనంతపురం నగరంలోని రజాక్ నగర్, సోమనాథ్ నగర్, ఐదు, ఆరవ రోడ్లలో, రంగస్వామి నగర్, యువజన కాలనీ, నారాయణ కళాశాల, త్రివేణి టాకీస్, అశోక్ నగర్ బ్రిడ్జి, ఎంజి కాలనీ, ఖాగా నగర్, హౌసింగ్ బోర్డ్ లలో ఉన్న నడిమి వంక, మరువ వంకలలో చేపడుతున్న, చేపట్టాల్సిన పూడికతీత పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నడిమి వంక, మరువ వంకల్లో నీరు వెళ్లేందుకు ఎలాంటి ఆటంకం ఉండరాదని అధికారులను ఆదేశించారు. నడిమి వంక, మరువ వంకల్లో అన్నిచోట్ల డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను, పూడికతీతను వెంటనే తొలగించాలని, తక్షణం పూడికతీత పనులను చేపట్టాలన్నారు. అన్ని మంగళవారం ప్రాంతాలలో ఉదయమే పనులు మొదలు కావాలని, తాను మంగళవారం పనులను ర్యాండంగా తనిఖీ చేస్తానని, అన్నిచోట్ల ఇటాచీలు, ట్రాక్టర్లతో పనులు చేస్తూ ఉండాలన్నారు. ఆయా ప్రాంతాల్లో విఆర్వోలు, వార్డు అమినిటీ, శానిటేషన్ సెక్రటరీలను నియమించి పనులు చేపట్టాలన్నారు. డ్రైనేజీలలో పూడికతీత పనుల కోసం ఇటాచీలు, ట్రాక్టర్లు, జెసిబిలను ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడ బ్లాక్ లు ఉండకుండా అన్నిచోట్ల శుభ్రం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల దృష్ట్యా పనులు ఎలాంటి ఆలస్యం కాకుండా వెంటనే చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయ చోట్ల ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. సైడ్ వాల్స్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. అధికారులకు ప్రజలందరూ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కాలనీలలో చిన్న డ్రైనేజీ లలో కూడా పూడికతీత పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. వెంటనే పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ నాగరాజు, ఆర్డీవో వసంత బాబు, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ హరికుమార్, నగరపాలక సంస్థ ఎస్ఈ భాస్కరరావు, ఈఈలు షాకీర్ హుస్సేన్, రాధాకృష్ణ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మూర్తి, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు అమినిటీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.





## తవణంపల్లి ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా రెడ్డి బాబు

**తవణంపల్లి- సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఇంచార్జ్ ఎంపీడీవోగా రెడ్డి బాబు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా తవణంపల్లి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ కలాం ఆజాద్ పెద్ద తిప్ప సముద్రం ఎంపీడీవోగా బదిలీపై వెళ్లడం జరిగింది. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రవికుమార్ నాయుడు ఆదేశాల మేరకు తవణంపల్లి ఎంపీడీవో కార్యాలయం నందు సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న రెడ్డి బాబుని ఇన్చార్జి ఎంపీడీవోగా కొనసాగించడం జరిగింది. అనంతరం కార్యాలయ సిబ్బంది అధికారులు ప్రజాప్రతినిధులు ఇన్చార్జి ఎంపీడీవో రెడ్డి బాబు ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్**

**చిత్తూరు-సూర్య వాస్తవం:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల కురిసే భారీ వర్షాల నేపథ్యంలో చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లోని పాత గ్రీవెన్స్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

-కలెక్టరేట్ తుఫాను కంట్రోల్ రూమ్ నెంబర్:9491077356,ల్యాండ్ లైన్: 08572-242777

-చిత్తూరు ఆర్ డి ఓ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 9491077011

- కుప్పం ఆర్ డి ఓ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 9966072234

- పలమనేరు ఆర్ డి ఓ కార్యాలయం - కంట్రోల్ రూమ్ నెం: 9491074510

- నగరి ఆర్ డి ఓ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 9701019083




## 'పల్లె పండుగ వారోత్సవాలు'

**-4,500 కోట్ల రూపాయలతో 30 వేల అభివృద్ధి పనులు**

**-రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





**రాయచోటి- సూర్య వాస్తవం:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 'పల్లె పండుగ వారోత్సవాలు' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం నుంచి అన్నమయ్య జిల్లాలో భారీ వర్షం పడుతున్నప్పటికీ వర్షాన్ని సైతంలెక్కచేయకుండా పలు అభివృద్ధికార్యక్రమాలలో మంత్రి పాల్గొంటూ ముందుకు సాగిపోతున్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లు నిర్లక్ష్యానికి గురైన గ్రామాల అభివృద్ధికి నేడు 'పల్లెపండుగ' కార్యక్రమం ద్వారా గ్రామాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరుగుతుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా 4,500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందన్నారు. దీంతో పలు గ్రామాలలో సందడి వాతావరణం నెలకొందన్నారు. రాబోయే ఐదుసంవత్సరాలలో గ్రామాలలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధి దీపాలు, మంచినీటి సమస్య పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగు తుందన్నారు. జిల్లా అభివృద్ధి చేయాలన్న పట్టుదల, సంకల్పం, మంత్రి చూపుతున్న శ్రద్ధ ను, బట్టి అందరికి అర్థమవుతుంది.

## అనాథాశ్రమాన్ని ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోట-సూర్య వాస్తవం :**
రాయచోటి పట్టణంలోని తిరుపతి నాడు కాలనీ నందు నూతనంగా ఏర్పాటు చేసిన అనాథ ఆశ్రమాన్ని సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... అర్చన స్కూల్ అధినేత మదన్మోహన్ రెడ్డి ఎంతోమంది అనాథలకు ఆశ్రయాన్ని కలిగిస్తూ అనాథాశ్రయాన్ని ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరు ఎంతో గర్వించదగ్గ విష యమన్నారు. మదన్మోహన్ రెడ్డి భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు మదన్ మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కుబడి తీర్చుకున్న యాపదిన్నె తెలుగు తమ్ముళ్లు



**డోన్-సూర్య వాస్తవం:** సెప్టెంబర్ నెలలో 24వ తేదిన కూటమి ప్రభుత్వం ధర్మవరం మన్నే సుబ్బారెడ్డిని నూతనంగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా" నియమించిన సందర్భంగా దసరా పండుగ రోజు యాపదిన్నె భీమా, సుబ్బారెడ్డి యూత్ నాయకులు 101టెంకాయలు మొక్కును డోన్ పట్టణంలోని వేంకటేశ్వరస్వామి గుడి నందు స్వామి వారికి కొట్టి మొక్కు తీర్చుకున్నారు. అదే విధంగా ఈ కార్యక్రమం అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డిని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## 'పల్లె పండుగ'తో గ్రామాల అభివృద్ధి



**ప్యాపిలి -సూర్య వాస్తవం:** పల్లె పండుగ కార్యక్రమంలో సోమవారం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ప్యాపిలి, ఎంపీడీఓ, ఈఓఆర్ డి, పంచాయతీ సెక్రెటరీ, కిరణ్, ఏ పిఓ, రమణ, వారి ఆదేశాల మేరకు పెద్ద పూజల గ్రామ పంచాయతీ నందు పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ పల్లెలో అభివృద్ధి పరచాలని ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా 4300 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి పల్లెలు బాగుపడాలని ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని కాబట్టి అందరూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాలను అభివృద్ధి పరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంగారెడ్డి గడ్డం ప్రసాద్ రెడ్డి, తలారి రామదాస్ తోపిరెడ్డి సంజీవరెడ్డి జింకల గోపాల్ తలారి రామకృష్ణ తలారి మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గ్యార్మీపండగ ఉత్సవాలు



**గుత్తి -సూర్య వాస్తవం:**గుత్తి పట్టణంలో మహబూబ్ సుబానీ గార్మీ పండుగ సందర్బంగా జెండా గంధమహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ముస్లిం మత పెద్దలు, పకీర్లు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ గ్యార్మీ పండగ నెల రోజులు, మసీదులు, దర్గాలలో, జెండా చెట్టు వద్ద పేరానే పీర్ మహబూబ్ సుభాని జీవిత చరిత్రను భక్తులకు బోధిస్తారని తెలిపారు. గ్యార్మి పండగ కార్యక్రమంలో భాగస్వాములైన దాతలకు ఆ అల్లా దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ఆయన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## అదుపుతప్పి కారు బోల్తా.. ఒకరి మృతి



**శాంతిపురం -సూర్య వాస్తవం:** కడపల్లి కస్తూరిబా పాఠశాల వద్ద కుప్పం పలమనేరు జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది ఇద్దరు వ్యక్తులకు గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. స్థానికుల కథనం మేరకు శాంతిపురం మండలం రాళ్ళబూదుగూరు గ్రామానికి చెందిన జమీర్ అహ్మద్, మహమ్మద్ సిద్ధిక్, తమిళ రాష్ట్రం తమిళనాడు రాష్ట్రం చెందిన లోకేష్,తరుణ్ రాళ్ళబూదుగూరు వద్ద నుండి కుప్పం వైపుగా కారులో వెళుతుండగా కడపల్లి వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న దిమ్మెకు ఢీకొని పక్కనున్న పొలాలలో పడింది ఇందులో జమీర్ అహ్మద్ అక్కడే మృతి చెందగా మిగిలిన ముగ్గురిని స్థానిక ఆసుపత్రికి వైద్యం కోసం 108 ద్వారా కుప్పం పిఎస్ ఆసుపత్రికి తరలించారు. మొహమ్మద్ సిద్దిక్ పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుండి తిరుపతి లోని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు రాళ్ళబూదుగూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు

**ఐరాల- సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలంలో మండల మహిళా సమాఖ్య ఆఫీసు నందు మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు జాతీయ మహిళా కమిషన్ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

చిత్తూరు కోర్టు నుండి వచ్చిన న్యాయవాదులు మేరీ, హిమబిందు, మహిళా చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐరాల మండల ఏపీఎంలు, సీసీలు, సంఘ మిత్రాలు మండల సమైక్య లీడర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఆధార్ సెంటర్ కోసం వినతి



**పామిడి– సూర్యవాస్తవం:**పామిడి పట్టణంలో గత కొంతకాలం నుంచి ఆధార్ సెంటర్ లేకపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి పామిడి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేకపోవడం చాలా బాధాకరం అదేవిధంగా ప్రజలు ఇతర గ్రామాలకు వెళ్లి ఆధార్లో అడ్రస్ చేంజ్, మొబైల్ లింకు, కొత్త ఆధార్ కార్డు, వివిధ సమస్యలపై ఆధార అప్డే చేసుకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లి అప్డేట్ చేపించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది అందుచేత పామిడి పట్టణానికి కనీసం రెండు ఆధార్ సెంటర్లో నియమించాలని స్థానిక పామిడి ఎమ్మార్వోకి ఏర్పాటు చేయాలని అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు కార్యకర్తలు బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది కొట్టాల సూర్యనారాయణ నక్కల రామాంజనేయులు నల్లబోతుల వీర ప్రతాప్, సురేష్, రాజు, రామ్ నరేష్, ఆర్ సతీష్ కుమార్ నాయక్, తదితరులు పాల్గొనడం జరిగినది.

## రేపటి నుంచి 'ఉరుసు ఉత్సవాలు'



**గుత్తి –సూర్య వాస్తవం:**అనంతపురం జిల్లా, గుత్తి పట్టణములో ఉన్నటువంటి హజ్రత్ సయ్యద్ షా అలీ గంజల్ అస్రర్ హుసైనీ ఆల్ బాగ్దాది సుహ్రావర్దీ రజియాల్లా ఉరుసు ఉత్సవాలు ఈనెల అక్టోబర్ 15 నుంచి ప్రారంభం, అవుతాయని దర్గా ముఖ్య నిర్వాహకులు హజరత్ సయ్యద్ అన్వర్ పాషా హుసేని సోమవారంనాడు ప్రకటనలో తెలిపారు. ఈనెల 15న గంధం, 16న ఉరుసు, 17న జియారత్ కార్యక్రమాలు, జరుగుతాయన్నారు. కావున గుత్తి పట్టణ గ్రామ ప్రజలు,అందరు ఉరుసు ఉత్సవాలలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు, అందరికి కలగాలని చెప్పారు.

## ప్రజలకు అండగా 'పల్లె పండుగ'

**- బీసీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రజా ప్రతినిధులు, అధికారులు**



**నార్పల –సూర్య వాస్తవం:** ప్రజలకు అండగా పల్లె పండగ కార్యక్రమం సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేపట్టి గ్రామాభివృద్ధికి బాటలు వేస్తోందని మండల మాజీ ఎంపీపీ ఆకుల అరుణఆంజనేయులు తెలిపారు. మండల కేంద్రమైన నార్పలలో సోమవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా అధికారులు ప్రజా ప్రతినిధులు సిసి రోడ్ల నిర్మాణానికి మినీ గోకుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఉపాధి హామీ పథకంవల్ల మండల కేంద్రమైన నార్పలలో 88 లక్షల 85 వేల రూపాయలు ఉపాధి హామీ నిధులు వెచ్చించి కేంద్రంలో 15 సీసీ రోడ్ల నిర్మాణం, మినీ గోకుల నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. మండల కేంద్రం లోని శక్తి నగర్, జయసింహ కాలనీ, సుగాలి కొట్టల కాలనీ లలో సిసి రోడ్ల నిర్మాణానికి నార్పల లోని నాలుగు రొడ్ల కూడలి (క్రాసింగ్) సమీపంలో మిని గోకులం నిర్మాణానికి అధికారులు ప్రజా ప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షురాలు ఆకుల అరుణ, మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ సుప్రియ, డిఎల్డిఓ లలిత బాయ్, మండల ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి, ఎంపిడిఓ గంగావతి, ఈ ఓ ఆర్ డి శైలజ రాణి, ఉపాధి హామీ ఎపిఓలు ఎర్రమ్మ ,రమేష్ రామారావు, మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్యామల, టిడిపి నాయకులు ప్రతాప్ చౌదరి, ఆకుల కిషోర్ మాజీ ఎంపీటీసీ వేణుగోపాల్ సచివాలయం కార్యదర్శులు పరశురాం, శ్రీనివాసులు, సాయి చరణ్ ,వార్డు మెంబర్ నాగభూషణం, నాయుడు శివయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రంజిత్ సచివాలయ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

## మహాత్మజ్యోతి రావుపూలే బాలికల పాఠశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్

**నార్పల –సూర్య వాస్తవం:**మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలకు ఐఎస్ఓ(ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) సర్టిఫికెట్ వచ్చినట్లు పాఠశాలల కన్వీనర్ సంగీత కుమారి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతులమీదుగా ఐఎస్ఓ ధృవీకరణ పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ సంగీత కుమారి మాట్లాడుతూ దేశంలో మొదటిసారి ఐఎస్ఓ సర్టిఫికెట్ అందుకున్న ప్రభుత్వ గురుకుల పాఠశాల అని తెలిపారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా విద్యా బోధన పాఠశాల నిర్వహణ అందిస్తున్న పాఠశాలగా గుర్తింపు రావడానికి పాఠశాలలోని ఉపాధ్యాయులు సిబ్బంది ప్రతి ఒక్కరి కృషితోనే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు. పాఠశాల సిబ్బందికి ప్రిన్సిపాల్ సంగీత కుమారికి పలువురు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



# 'పల్లె పండుగ'లో టీడీపీ నాయకులు

**పామిడి రూరల్– సూర్య వాస్తవం:** పల్లె పండుగ కార్యక్రమంలో సోమవారం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఆయన తనయుడు పామిడి ఇంచార్జ్ ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి మండలం నీలూరు గ్రామ పంచాయతీ నందు పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... గౌరవ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ పల్లెలో అభివృద్ధి పరచాలని ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా 4300 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి పల్లెలు బాగుపడాలని





ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని కాబట్టి అందరూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాలను అభివృద్ధి పరచు కోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తేజోష్ణ, పిఆర్ డిఈ మురళీధర్,. పిఆర్ ఏఈ హేమ్లా నాయక్, తిరుపాల్ నాయక్, పంచాయతీ సెక్రటరీ శామీర్ మండల కన్వీనర్ ముసలి రెడ్డి, టీడీపీ నాయకులు ఆర్ ఆర్ రమేష్, పార్లమెంట్ కార్యదర్శి రాజేష్ నాయక్, తిరుపాలు, గోపాల్ రెడ్డి, సుధాకర్, దేవేంద్ర రెడ్డి, అసిత్తు, ఓబులేసు, నారాయణ, రాఘవ, హరీష్, ఓంకార్ రెడ్డి, డేవిడ్, వెంకటేష్, రంజిత్, శ్రీరాములు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అందరు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**రాయదుర్గం –సూర్య వాస్తవం:** రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు పలు అభివృద్ధి పనులకు సోమవారం భూమి పూజ చేశారు. మండల పరిధిలోని సోమలాపురం, ఉష గుడ్డం, నాగులాపురం, తిమ్మాలాపురం గ్రామాలలో నూతన రోడ్లకు భూమి పూజ చేశారు. అనంతరం నాగలాపురం గ్రామంలో రైతులకు సబ్సిడీ పప్పు సెనగ విత్తన పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి పప్పు సెనగ విత్తన కార్యక్రమాన్ని పటిష్టాత్మకంగా ప్రారంభించింది అన్నారు. రైతులు నాణ్యమైన విత్తనాలు కొరకు ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా కేంద్రాలలో పప్పు సెనగ విత్తనాన్ని తీసుకోవాలని రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి సిసి రోడ్లు నిర్మాణం కొరకు పలు గ్రామాలలో రోడ్లు వేయడానికి పనులు ప్రారంభించమన్నారు.



త్వరలోనే భూమి పూజ చేసిన సిసి రోడ్లను పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రతి సమస్యను ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన ఉందని ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన చంద్రబాబు నాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి ఎంపిటిసి మొండి మల్లికార్జున కాదలూరు మోహన్ రెడ్డి ప్రెసిడెంట్లు వైస్ ప్రెసిడెంట్లు ఎంపీటీసీలు మండల టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నార్పలలో ఏటీఎం చోరీ విఫలయత్నం

**- నగదు పోలేదన్న పోలీసులు**

**నార్పల –సూర్య వాస్తవం:**
మండల కేంద్రమైన నార్పలలోని కూతలేరు వంతెన పక్కన ఉన్నటువంటి ఎస్బిఐ ఏటీఎం చోరీ విపలయత్నం జరిగింది. వివరాల్లోకి వెళితే నార్పల అనంతపురం రహదారిలోని కూతలేరు వంతెన పక్కన ఏర్పాటు చేసినటువంటి ఎస్బిఐ ఎటిఎంలో ఆదివారం రాత్రి చోరీకి ప్రయత్నం చేశారు. అయితే గాజు అద్దాలను పగలగొట్టి ఏటీఎంను పెకలించి ప్రయత్నం చేశారు. అయితే ఏటీఎంకు ఎలాంటి డామేజ్ జరగలేదని పోలీసులు నిర్ధారించారు. సోమవారం ఉదయమే చోరీ విఫల యత్నం జరిగినటువంటి ఏటీఎంను చూసినటువంటి ప్రజలు



పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన ప్రదేశానికి సింగనమల సిఐ కౌలుట్లయ్య, ఎస్సై సాగర్, ఏఎస్ఐ నాగరాజు సిబ్బంది చేరుకొని ఏటీఎం చోరీ వీపాల యత్నం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ కౌలుట్లయ్య ,ఎస్సై సాగర్ లు మాట్లాడుతూ ఏటిఎం చోరీ జరిగిందని ఇందులో నగదు పోయిందని కొన్ని మాధ్యమాల్లో వచ్చిన దాంట్లో వాస్తవం లేదన్నారు. పూర్తిగా ఏటీఎం ను పరిశీలించామని అయితే ఇది ఆకతాయిలో జులాయి వాళ్ళు చేసిన పనేనని ఏటీఎం కూడా ఎలాంటి డ్యామేజ్ జరగలేదన్నారు. దీనికి పాల్పడిన వారు ఎలాంటి వారినైనా కూడా గుర్తించి కఠినంగా శిక్షిస్తామన్నారు. దీనికి తోడు ఇతర దొంగతనాల్లో పాల్పడిన వారిని కూడా పట్టుకోవడానికి పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. రాత్రిపూట కూడా పోలీసు గస్తీ పెంచామన్నారు. తొందర్లోనే ఏటీఎం చోరీకి ప్రయత్నం చేసిన వారిని పట్టుకుంటామని సిఐ తెలిపారు.

## అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్లకుండా జీవించండి

**- జిల్లా ఎస్పీ ఆదేశాలతో కనేకల్లు మండలం బెణకల్‌లో గ్రామసభ నిర్వహణ**
**- ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన చేసిన సీఐ**



**రాయదుర్గం –సూర్య వాస్తవం:**అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్లకుండా జీవించాలని రాయదుర్గం రూరల్ సి.ఐ వెంకటరమణ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో కనేకల్లు మండలం బెణకల్‌లో గ్రామసభ నిర్వహించారు. కనేకల్లు ఎస్సై నాగమధుతో కలిసి ఆ గ్రామస్తులకు వివిధ అంశాలపై అవగాహన చేశారు. గ్రామంలో ఎలాంటి గొడవలకు తావు లేకుండా ప్రశాంతంగా జీవించాలని సి.ఐ సూచించారు. గ్రామం ప్రశాంతంగా ఉండేలా అందరూ తమ వంతు కృషి చేయాలన్నారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తే చట్టం తన పని తాను చేసుకెళ్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్లరాదన్నారు. ఇతర రాష్ట్రాల లిక్కర్, నాటు సారాలకు దూరంగా ఉండాలన్నారు. మట్కా, పేకాటల జోలికెళ్లినా చర్యలు తప్పవన్నారు. బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, మహిళా సంబంధిత నేరాలకు పరిష్కారాలు, తదితర అంశాలపై అవగాహన చేశారు. అనంతరం గ్రామంలో సి.ఐ, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.



## మోడీ గారూ! వికసిత భారత్‌లో ఆకలి కేకలా?

**-డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**అమరావతి –సూర్య వాస్తవం:**ఒక వైపు మోడీ వికసిత భారత్ అంటుంటే మరొకవైపు దేశంలో ఆకలి కేకలు వినిపించడం దురదృష్టమని 2024 సంవత్సరం ప్రపంచ ఆకలి సూచీలో 127 దేశాలలో భారత్ స్థానం 105.సీరియస్ కేటగిరిలో 45 దేశాలు వుంటే అందులో భారత్ వుంది. మన పొరుగు దేశాలైన బంగ్లా దేశ్,నేపాల్,శ్రీలంక మనకంటే మెరుగైన స్థానం లో వున్నాయి. దేశంలో 13.7 శాతం మంది పోషకాహార లోపం తో వున్నారు.ఇది దేశానికి సిగ్గు చేటు.ఇప్పటికైనా వట్టి మాటలు కట్టి పెట్టి గట్టి మేల్ తలపెట్టవోయ్ అన్న గురజాడ సూక్తితో స్ఫూర్తిని పొంది దేశంలో ఆకలి కేకలు వినబడకుండా, పోషకాహార లోపం లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ సూచిస్తోందన్నారు.

**కర్రల సమరం ఆటవికం**

విజయదశమి సందర్భంగా కర్నూల్ జిల్లా,హొలిగుండ మండలం,దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి ఊరేగింపు సందర్భంగా కర్రల సమరం జరగడం,అది రక్తసిక్తం కావడం,95 మందికి గాయాలు కావడం,కొందరికి తలలు పగలడం శోచనీయమన్నారు.జిల్లా ఎస్పీ,800 మంది పోలీసుల సమక్షం లో ఈ ఆటవిక క్రీడ జరగడం గర్హనీయం .రాబోవు రోజుల్లోనైనా ఈ అనాగరిక,ఆటవిక ,అమానుష కార్యక్రమానికి ముగింపు పలికి ప్రశాంత వాతావరణంలో ఆధ్యాత్మిక శోభతో మాల మల్లేశ్వర స్వామి ఊరేగింపు జరిగేటట్లు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు.

**బుడ్డ శనగ విత్తనాల కొరత**

రాష్ట్రం లో,ప్రత్యేకించి రాయలసీమ,ప్రకాశం జిల్లాల్లో రబీలో బుడ్డ సెనిగ ప్రధాన పంట. ఇప్పటికే రబీ సీజన్ ప్రారంభమయింది.బుడ్డ శెనిగ విత్తనాల కొరత తీవ్రంగా వుంది.ఒక్క కడప జిల్లాలోనే 82261 హెక్టార్లలో రబీలో బుడ్డ సెనిగ వేస్తారు.72386 క్వింటాళ్ల అవసరం.ప్రస్తుతానికి 3223 క్వింటాళ్ల మాత్రమే వచ్చాయన్నారు. పాత బకాయిలు ప్రభుత్వం చెల్లిస్తేనే ఈ రబీకి బుడ్డ సెనిగ విత్తనాల సేకరించి సరఫరా చేస్తామని సరఫరాదారులు అంటున్నారు.ప్రభుత్వం వెంటనే విత్తన సరఫరాదారులకు పాత బకాయిలు చెల్లించి రబీలో బుడ్డ సెనిగ విత్తనాల కొరత లేకుండా చూడాలన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

**- రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్**





**నంద్యాల- సూర్య వాస్తవం :** పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగ పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో 28 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రెండు సిసి రోడ్ల నిర్మాణానికి మంత్రి భూమి పూజ నిర్వహించారు. పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు, డ్వామా పిడి జనార్ధన్ రావు, ఆర్డీఓ మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగానే చాపిరేవుల గ్రామంలో 28 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రెండు సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టామని మంత్రి పేర్కొన్నారు. శంకుస్థాపనలు చేసి ప్రారంభించిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. గ్రామాల్లో నివాసం ఉంటున్న కుటుంబాలకు ఏడాదిలో కనీసం వందరోజుల వేతన ఉపాధి కల్పిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ పనులను అనుసంధానం చేసి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామన్నారు. పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆగస్టు 23 నిర్వహించిన గ్రామసభలలో గుర్తించిన పనులను త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గ్రామాలలో మౌలిక వసతులతో పాటు రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు.



# దసరా వేషాల పోటీ విజేతలకు బహుమతి ప్రదానం

**- ప్రథమ బహుమతి: బైటి పేట కాళీ జట్టు**
**- ద్వితీయ బహుమతి: గుడిపాటి గడ్డ జట్టు**
**- తృతీయ బహుమతి: దుర్గా జట్టు**

**నంద్యాల- సూర్య వాస్తవం :** దసరా పర్వదినం పురస్కరించుకుని శుక్రవారం రాత్రి నిర్వహించిన సాంప్రదాయ దసరా వేషాల పోటీల విజేతలకు సోమవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో బహుమతులు అందజేశారు. కళారాధన సాంస్కృతిక సంస్థ,నంద్యాల కమ్యూనికేషన్స్ సహకారంతో, మధుర స్వీట్స్,నంద్యాల బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వాహకులు రాజా హుస్సేన్, లింగారెడ్డి , అచ్చు ల నిర్వహణలో దసరా వేషాల పోటీలు, శాస్త్రీయ, ఆధునిక నృత్య పోటీలు నిర్వహించారు. సోమవారం వివేకానంద ఆడిటోరియంలో కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుర్రాల రవికృష్ణ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సౌజన్యంతో 40 వేల రూపాయల నగదు,జ్ఞాపిక బైటి పేట కాళీ టీం ప్రథమ బహుమతి అందుకోగా, ద్వితీయ బహుమతి గా ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ మిద్దె శివరాం సౌజన్యంతో 30 వేల రూపాయల నగదు, జ్ఞాపిక అయ్యప్ప స్వామి గుడిపాటి గడ్డ జట్టు కు అందజేశారు. అన్సర్ జ్యువెలర్స్ సౌజన్యంతో తృతీయ బహుమతి హరిజన పేట దుర్గా టీమ్ 20వేల నగదు, జ్ఞాపిక అందుకున్నారు. శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి,తాతిరెడ్డి తులసి రెడ్డి, భవనాసి జువెలర్స్ భవనాసి వాసు,నాగ మహేష్, పిఏవి కన్ స్ట్రక్షన్స్ అధినేత పబ్బతి వేణు, రిటైర్డ్ టీచర్ వసుమతి ల సౌజన్యంతో ప్రదర్శన ఇచ్చిన ఉప్పరిపేట,వైయస్ నగర్,రజక సంఘం సంజీవనగర్, బైటిపేట ప్రసాద్ జట్లకు పదివేల రూపాయల నగదు, జ్ఞాపిక అందజేశారు. ప్రదర్శించిన జట్లకు, విజేతలకు,అతిథులకు జ్ఞాపికలను పీఎంజే జ్యువెలర్స్ సహకారంతో అందించి సత్కరించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ రవి కృష్ణ, శివరామిరెడ్డి, రామసుబ్బయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణారెడ్డి, తాతిరెడ్డి తులసి రెడ్డి, డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల సాంస్కృతిక వైభవంలో భాగమైన దసరా వేషాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. భవిష్యత్తులో కూడా ఈ పోటీల నిర్వహణకు సహకారం అందజేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ద్వారా నంద్యాల ప్రాంత చారిత్రాత్మక దసరా వేషాల ప్రదర్శనలు అంతరించిపోకుండా కాపాడుకోవడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేడా మురళీధర్, విశ్రాంత ఉపాధ్యాయిని వసుమతి,భవనాసి నాగ మహేష్,పి.ఎం.జె. జ్యువెలర్స్ ప్రతినిధి షేక్షావలి,నిర్వాహకులు లింగారెడ్డి, రాజా చిన్న హుస్సేన్ ,అచ్చు, న్యాయ నిర్ణేతలు శివరామిరెడ్డి, రామసుబ్బయ్య, ప్రదర్శనలు చేసిన జట్ల సభ్యులు పాల్గొన్నారు.







# అట్టహాసంగా 'అన్న క్యాంటీన్'లు ప్రారంభం

**- రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్**





**నంద్యాల- సూర్య వాస్తవం :**
నిరుపేదల ఆకలి తీర్చి పేద ప్రజలకు అండగా ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో తొమ్మిది లక్షలతో నిర్మించిన అన్నా క్యాంటీన్ ను, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సముదాయంలో 12 లక్షల తో నిర్మించిన అన్నా క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి మంత్రి పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడతలో 100, రెండవ విడతలో 75 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించటం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే నంద్యాల పట్టణంలో అన్నా క్యాంటీన్లను అట్టహాసంగా ప్రారంభించామన్నారు. పూటకు కేవలం రూ. 5/- లకే పేదల కడుపు నింపే "అన్న క్యాంటీన్ల" ప్రారంభంతో నంద్యాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పాటై నాలుగు నెలల పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, రైతు సంక్షేమం, నిరుద్యోగ యువతకు ఉపాధి లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని మంత్రి తెలిపారు. ఎన్నికలకు ముందు ఎన్డీయే ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రజ లకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని మంత్రి తెలిపారు. అనంతరం అన్నా క్యాంటీన్ లోని ఆహార పదార్థాలను మంత్రి, కలెక్టర్ స్వయంగా పరిశీలించి రుచి చూశారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీదేవి, జైనాభి , నాగార్జున , బుజ్జి , నంద్యాల 1 టౌన్ సీఐ సుధాకర్ రెడ్డి , 2 టౌన్ సిఐ ఇస్మాయిల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శకంగా 105 మద్యం దుకాణాల కేటాయింపు

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**నంద్యాల- సూర్య వాస్తవం :** జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు పారదర్శకంగా, ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డిప్పు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ జిల్లా అధికారి రవికుమార్, ఏఎస్పి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా ముగిసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఈ నెల 16 నుంచి నూతన మద్యం పాలసీ విధానాన్ని అమలు చేయాలని సూచించిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 105 మద్యం దుకాణాల లైసెన్సులకు గాను 2221 దరఖాస్తులు స్వీకరించామన్నారు. దరఖాస్తుల ద్వారా 40 కోట్ల 42 లక్షల లక్షల మొత్తం వసూలు అయిందన్నారు. లక్కీ డిప్ పద్ధతి ద్వారా ప్రతి ఒక్క దుకాణదారునికి టోకెన్ నెంబర్ కేటాయించి ఎంపిక చేయడం జరిగిందన్నారు. లక్కీ డిప్ ద్వారా ఎంపికైన దుకాణదారులు వార్షిక ఫీజు మొత్తంలో 1/6 వంతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన వారందరికీ ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ ద్వారా ప్రొవిజనల్ లైసెన్సులు అందజేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన వారిలో ఎవరైనా దుకాణదారుడు డిఫాల్ట్ అయితే రిజర్వ్ 1, 2 కు కేటాయించేందుకు ఎంపిక చేసామన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్

**- కమాండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు 08514 - 293903, 08514 - 293908**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల- సూర్య వాస్తవం :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో నంద్యాల కలెక్టరేట్ లో జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు 08514 - 293903, 08514 - 293908 ను ఏర్పాటు చేసామని 24 గంటల పాటు మూడు షిఫ్ట్ లలో సిబ్బంది అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు. వర్షాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు స్థానికంగా నివాసం ఉండి అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని ఆమె సూచించారు. గ్రామాల్లో ఉన్న మట్టి మిద్దెలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాల భవనాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల- సూర్య వాస్తవం :** జిల్లా వ్యాప్తంగా 3 రోజుల పాటు భారీ వర్షాలు వున్న కారణంగా ప్రాణ, ఆస్థినష్టం లేకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో భారీ వర్షాల నేపథ్యంలో జాగ్రత్త చర్యలపై అధికారులతో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, సిపిఓ వేణుగోపాల్, జిల్లాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు, కాలువలు, నీటి వనరుల వద్ద చిన్న చిన్న గండ్లు పడకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కొత్తపల్లి మండలంలోని ఎద్దులేరు వాగు, నంద్యాల పట్టణంలోని మద్దిలేరు వాగు, పాలేరు వాగులు ఉప్పొంగి సంబంధిత గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో పెచ్చులూడిన భవనాల కింద పిల్లలను ఉంచకుండా సేఫ్టీ రూముల్లో ఉంచాలని సాంఘిక, గిరిజన సంక్షేమ వసతి గృహాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 27,000 మట్టి మిద్దెలు ఉన్నాయని ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం సంభవించకుండా రక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.






# జిల్లాలో భారీ వర్షాల హెచ్చరికలతో.... ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

**- ఈ నెల 15 ,16 తేదీలలో పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు**
**-జిల్లా కలెక్టర్**





**చిత్తూరు– సూర్య వాస్తవం:** బంగాళాఖాతంలో అల్పపీడనం నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా అధికారులను,ఆర్ డి ఓ లు, తహాసీల్దార్లు, ఎంపీడీఓలను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా అధికారులతో రానున్న మూడు రోజుల్లో వాతావరణ శాఖ వారి హెచ్చరికలతో జిల్లాలో భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో జిల్లా కేంద్రం లో జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, తహసిల్దార్లు ఎంపీడీఓ లతో జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారీగా చెరువుల కట్టలు, కాలువ కట్టల పరిరక్షణపై దృష్టి పెట్టాలని,వాగులు వంకలు కాలువల వద్ద అప్రమత్తం గా ఉండాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ఈ నెల 15 న నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమాన్ని రద్దు చేస్తున్నట్లు మరియు జిల్లా లోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు అంగన్వాడీ కేంద్రాలకు ఈ నెల 15,16 వ తేదీలలో సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**-కంట్రోల్ రూమ్ నెంబర్ 9491077356**

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, షిఫ్టుల వారీగా 24ఐ7 సిబ్బంది పని చేయడం జరుగుతుందని జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని తెలిపారు.వ్యవసాయ,ఉద్యానవన పంటల సాగు చేసే రైతులను అప్రమత్తం చేయాలని పంట నష్టం జరగకుండాతీసుకోవాల్సిన చర్యలపై దృష్టి రైతులను అప్రమత్తం చేయాలని వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. అధిక వర్షాల కారణంగా జిల్లాలో ఎక్కడా పశు నష్టం జరగకుండా పశు సంవర్ధక సహాయకులు పాడి రైతులకు అవగాహన పెంచాలని వాటి సంరక్షణ బాధ్యత పూర్తిగా చూసుకునేలా తెలియజేయాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు.విద్యుత్ శాఖ అధికారులు వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయం అయితే వెంటనే దానిని పునరుద్ధరించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల వెంట వర్షాలతో చెట్లు విరిగిపడడం తదితర కారణాలతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తు తాయని ఇటువంటి సమస్యలు రాకుండా దీన్ని నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా అధికారులు మొదలు నియోజకవర్గ, మండల,సచివాలయ,గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి సిబ్బంది వారి వారి ప్రధాన కార్య స్థానాలలో అందు బాటులో ఉండాలని, ఎటువంటి విపత్తు వచ్చే అవకాశం ఉన్న ముందస్తుగా ఉన్నతాధికారులకు సమాచారం అందించి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. విపత్తు సమయంలో ప్రతి ఒక్క అధికారి,సిబ్బంది మరింత బాధ్యతతో వారి విధుల ను నిర్వర్తించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ కు సంబంధించి జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రులు, పీ హెచ్ సి లలో సకాలంలో డాక్టర్లు వైద్య సేవలు అందించేందుకు అందుబాటు లో ఉండాలని అవసరమైన మందులను అందుబాటు లో ఉండాలని ఈ దిశగా పనిచేయాలని డిఎం అండ్ హెచ్ ఓ ను కలెక్టర్ ఆదేశించారు. పూరి గుడిసెలు, శిధిలావస్థ లో ఉన్న ఇండ్లను గుర్తించి అక్కడ వారిని పునరావాస కేంద్రాలకు తరలించేలా సమీపంలోని పాఠశాలలు, కళాశాలలను పునరావాస కేంద్రాలుగా గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో రెవిన్యూ,పోలీసు ఇతర సంబంధిత లైన్ డిపార్ట్మెంట్స్ అన్ని సమ న్వయం తో పని చేయాలని సమిష్టిగా పనిచేయడం ద్వారా నష్టాలను నివారించ వచ్చునని తెలిపారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా నష్టం జరిగితే అందుకు సంబంధించిన నివేదికలను పూర్తిగా క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ఉన్నతాధికారులకు పంపాలన్నారు. ప్రతి శాఖకు చెందిన అధికారి మరియు ఎంపీడీఓలు, తహసిల్దార్లు ముఖ్యమైన రికార్డులను సురక్షితమైన చోట భద్రపరచాలన్నారు. అన్ని మున్సిపాలిటీలలో పంచాయతీలలో గల ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని, వర్షాల కారణంగా ఈదురు గాలులతో ఫ్లెక్సీ ల వల్ల ప్రమాదం జరగకుండా వెంటనే తొలగించేలా మున్సిపాలిటీ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విపత్తు అనంతరం రిలీఫ్ ఆపరేషన్లకు అవసరమైన సామాగ్రిని సిద్ధం చేసుకోండి: జిల్లా ఎస్పీజిల్లా లో భారీ వర్షాల కారణంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండడంలో భాగంగా మండలాల వారీగా కల్వర్టులు, బ్రిడ్జిలు, కాజ్ వే ల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఎస్ పి సూచించారు.ఈదురు గాలులతో చెట్లు విరిగిపోవడం జరుగు తుందని వీటిని వీటిని తొలగించడానికి అవసరమైన జెసిబిలు, లేబర్ ను, తదితర సామాగ్రిని ముందస్తుగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు అందరు అధికారులు సమిష్టిగా పనిచేసే విపత్తును ఎదుర్కోవాల్సిన అవసరం కలదన్నారు.ఈ సమావేశంలో ఎస్ ఈ పి ఆర్ శంకర్ నారాయణ, జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు,ఆర్ డ బ్ల్యూ ఎస్ ఎస్ ఈ విజయ్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రభావతి దేవి, డీఈఓ దేవరాజులు, హౌసింగ్, డ్వామా పీడీ లు పద్మనాభం, రవికుమార్, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల అధికారులు మురళీకృష్ణ,డాక్టర్ ప్రభాకర్, డిపిఓ లక్ష్మి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తాటిబెల్లం కాఫీ హోటల్‌ను ప్రారంభించిన చిత్తూరు ఎమ్మెల్యే



**చిత్తూరు– సూర్య వాస్తవం:** చిత్తూరు నగరంలోని స్థానిక కొంగారెడ్డి పల్లి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "తాటిబెల్లం" కాఫీ,హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ రిబ్బన్ కట్ చేసి దుకాణాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తడి తురులు పాల్గొన్నారు.

# తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**- భారీ వర్షాల నుంచి ప్రజలను రక్షించడానికి అధికారులు చర్యలు చేపట్టండి**
**- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



**చిత్తూరు– సూర్య వాస్తవం:** బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో చిత్తూరు పార్లమెంటు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సూచించారు.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా, ఈ నెల 14 నుంచి 17 వరకు ఆంధ్ర ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరీ ముఖ్యంగా రాయల సీమలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున.., దీనిపై చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఢిల్లీ నుంచి సోమవారం స్పందించారు. అల్పపీడనం నేపథ్యంలో బుధ,గురు వారాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., భారీ వర్షాల నుంచి ప్రజలను రక్షించడానికి జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని సూచించారు.నెల్లూరు, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలకు అవకాశం ఉందని చెప్పారు. అయితే వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు చిత్తూరు ఉమ్మడి జిల్లాలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు.భారీ వర్షాలతో పొంగిపొర్లే వాగులు, కాలువలు, రోడ్లు, కల్వర్టులు, మ్యాన్ హోల్స్ కు అధికారులు దూరంగా ఉండాలని చెప్పిన చిత్తూరు ఎంపీ.., ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొనేందుకు, జిల్లా యంత్రాంగం ఎక్కడా రాజీపడకుండా తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించాలని ఆయన సూచించారు.

# నీరు నిల్వ చేరకుండా చర్యలు తీసుకోండి

**- కాలువలను పరిశీలించిన కమిషనర్ నరసింహ ప్రసాద్**
**- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు**





**చిత్తూరు– సూర్య వాస్తవం:** వర్షాల నేపథ్యంలో నగరంలో ఎక్కడా వర్షపు నీరు నిల్వచేరకుండా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కమిషనర్ నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి అధికారులకు మార్గ నిర్దేశం చేపట్టారు. మిట్టూరులోని గంగినేని చెరువు మొరవ కాలువను పరిశీలించారు. కాలువలో అడ్డంకులు తొలగించాలని, ఆక్రమణలు తొలగించేలా సంబంధిత వ్యక్తులకు సత్వరం నోటీసు జారీ చేయాలని ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. అధిక వర్షాల హెచ్చరికల నేపథ్యంలో కాలువలో ఎక్కడా నీరు నిల్వచేరకుండా సాఫీగా వెళ్లేలా చూడాలన్నారు. అనంతరం కమిషనర్ సీఎంటి రోడ్డులో మేజర్ కాలువను పరిశీలించారు. ఎన్టీఆర్ బస్టాండ్ వద్ద నిలిచిన నీటిని పరిశీలించారు. సత్వరం మట్టిని తొలగించాలని ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. నీవానదిలో ఎక్కడా అడ్డంకులు లేకుండా పూడిక, వ్యర్థాలు తొలగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షాలు మరో మూడు రోజులు పాటు కొనసాగు తుందనే హెచ్చరికలు నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, చిన్న, పెద్ద కాలువల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, సానిటరీ ఇన్స్పెక్టర్ లోకనాథం, ఎంపీలు లోకేష్, రవీంద్ర, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిలో

# మద్యం దుకాణాలను కేటాయింపు ప్రకియ పూర్తి

**- జిల్లా కలెక్టర్**








**చిత్తూరు– సూర్య వాస్తవం:** జిల్లాలో ప్రభుత్వ నూతన మద్యం విధానంలో భాగంగా మద్యం దుకాణాలను పారదర్శకంగా ప్రశాంతంగా లాటరీ పద్దతిలో కేటాయింపు ప్రకియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం చిత్తూరు జిల్లా కేంద్రంలో ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ లాటరీ పద్దతిలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీసు శాఖ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఉదయం 8 గంటల ప్రారంభమైన లాటరీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆధ్వర్యంలో ప్రశాం తంగా నిర్వహించిన దుకాణాల కేటాయింపు ప్రక్రియ మధ్యాహ్నం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శంగా మద్యం దుకాణాల కేటాయింపు లాటరీ ప్రక్రియ పూర్తయినట్లు,ఈ ప్రక్రియ ను పూర్తిగా వీడియో గ్రాఫర్లతో వీడియోగ్రఫి చిత్రీకరించినట్లు తెలిపారు. ఆయా షాపులకు టెండర్లు దాఖలు చేసిన దరఖాస్తు దారుల సమక్షంలోనే లక్కీడిప్ తీసి షాపు దక్కించుకున్న వారి పేరును ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 104 మద్యం దుకాణాలకు 2,266 మంది టెండర్లు దాఖలు చేయగా,104 మద్యం షాపులకు లక్కీడిప్ ద్వారా 104 మందిని ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ లక్కీడిప్ కార్యక్రమంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

**- తహసీల్దారు అరుణ కుమారి**

**పాలసముద్రం –సూర్య వాస్తవం:** బంగాళాభాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకావం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ అరుణ కుమారి అన్నారు.స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో విఆర్ఓలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ వర్షాలు కురిస్తే ఏ విధంగా ఎదుర్కొవాలో వీఆర్వోలకు సూచించారు. గ్రామస్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు మహిళా సంఘాల సమన్వయంతో ముందస్తు కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. అనంతరం మండలంలో ఉన్న వనదుర్గాపురం ఎస్టీ కాలనీ , పాలసముద్రం పంచాయతీ మణిపురం ఎస్టి కాలనీ పర్యటించి భారీ వర్షాల కారణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో పూరెలను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని లేదా తుఫాన్ షెల్టర్లు పెట్టడం జరిగింది, వాటిల్లో నీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, దివ్యాంగులు, రోగాలతో బాధపడే వారి జాబితా సేకరించి ఇవ్వాలని.మండలం ఇంకా ఎక్కడైనా పూరిళ్లు,మట్టి ఇళ్లు శిథిలావస్థలో ఉంటే వాటిలో నివసించే వారి వివరాలను సేకరించి వెంటనే చర్యలు తీసుకోని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి అన్ని తెలిపారు.అత్యవసర సమయాల్లో ఉపయోగించడానికి అవసరమయ్యే టార్చ్ లైట్, కొవ్వొత్తులు, తాగునీరు, చిన్న పిల్లలకు అవసరమయ్యే పాలు, నిత్యావసరాలు ప్రజలు ముందుగానే ఇళ్లల్లో తెచ్చి పెట్టుకోవాలని సూచించారు. అలాగే ఏదైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే 94910 77033 ఈ నెంబర్‌కి కాల్ చేయాలని తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు సర్వేయర్ గణేష్, వీఆర్వోలు శ్రీనివాసులు, పవన్ కుమార్, సాదు ,తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలు నేపథ్యంలో... కంట్రోల్ రూమ్ ఏర్పాటు..

**- అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్ నెంబర్ 98499 07885**
**- మూడు రెస్క్యూ బృందాలు ఏర్పాటు**



**చిత్తూరు– సూర్య వాస్తవం:** భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు పక్కాగా చేపడుతున్నారు. నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ ఇప్పటికే నగరంలో లోతట్టు ప్రాంతాలు, పెద్ద కాలువల్లో ఉన్న ప్రాంతాల్లో పర్యటించి చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో... నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ లో ముగ్గురు అధికారులు, మరో ముగ్గురు సహాయకులను నియమించి, 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. వర్షాల కారణంగా ఏమైనా అత్యవసర పరిస్థితులు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్ 98499 07885 సమాచారం ఇవ్వాలన్నారు. వర్షాలు సమయంలో తీసుకోవలసిన ముందస్తు చర్యలు, అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించడానికి వీలుగా సహాయక ఇంజనీర్, ఆరోగ్యాధికారి, ఎసీపీ ఆధ్వర్యంలో మూడు రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేశారు. వర్షాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై ప్రజారోగ్య విభాగం, ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగాలకు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. అత్యవసర సమయాల్లో తగిన సహాయ సహకారాలు అందించాలని రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ అగ్నిమాపక శాఖ అధికారులను కోరారు. ఈ కార్యాలయంలోనూ మేనేజర్, ఆర్ఓ, ఏఈలు, సానిటరీ ఇన్స్పెక్టర్, ఆర్ఐలతో కూడిన హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశారు. వార్డు స్థాయిలో వార్డు కార్యదర్శులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# అధికారులు ప్రజా ప్రతినిధుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

**- మండల వ్యాప్తంగా 4 కోట్లతో అభివృద్ధి పనులు**
**- ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి**




**చెన్నూరు, సూర్య వాస్తవం:** అధికారులు ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతోనే మండల అభివృద్ధి సాధ్యపడుతోందని, అధికారులు గ్రామాలలో పర్యటించి అక్కడ అపరిస్కృతంగా ఉన్న సమస్యలన్నిటిని గుర్తించడంతోపాటు ఆ పనులు పూర్తి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ సభా భవనంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఎంజి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా సుమారు నాలుగు కోట్ల రూపాయలతో డ్రైనేజీ, సీసీ రోడ్లు, త్రాగునీరు వంటి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే అధికారులు గ్రామాలలో పర్యటించి అక్కడ ప్రజల సమస్యలు విని ఏవైనా సమస్యలు ఉంటే ఆ సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా ప్రయత్నం చేయాలని ఆయన అధికారులకు తెలపడం జరిగింది. అదేవిధంగా అగ్రికల్చర్ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించేటప్పుడు ఆయా గ్రామాలలో దండువారు వేసి రైతులందరూ పాల్గొనే విధంగా చూడాలన్నారు, ఎందుకంటే ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్తలు రావడం జరుగుతుందని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే విధంగా వారు రైతులకు పంటలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు, అంతేకాకుండా తక్కువ మందులు వాడి ఎక్కువ దిగుబడులు వచ్చే విధంగా వారు రైతులకు సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సర్పంచులు సుదర్శన్ రెడ్డి, తుంగ చంద్రశేఖర్ యాదవ్ లు మాట్లాడుతూ, కొండపేట చెరువు, అలాగే రాచినాయపల్లె చెరువు కట్టల మీద కంప చెట్లు ఎక్కువగా ఉన్నాయని వాటిని ఉపాధి హామీ ద్వారా తొలగించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎమ్మెల్యే ఉపాధి హామీ ఏవో తో మాట్లాడుతూ చెరువు కట్టల మీద, అలాగే రైతులు పొలాలకు వెళ్లే రహదారుల వెంబడి ఏవైనా కంపచెట్లు ఉంటే తొలగించాలాని తెలిపారు. కొండపేట ఎంపిటిసి దుంప నాగిరెడ్డి, మాట్లాడుతూ పీహెచ్ సీ( ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని) కొండపేటలో పెట్టే దానికి ప్రైవేట్ భవనాన్ని కూడా గుర్తించామని కొండపేటకు పీహెచ్సీ ఏర్పాటు చేయాలని సమావేశంలో ఎమ్మెల్యేని కోరడం జరిగింది. ఎమ్మెల్యే స్పందించి త్వరలోనే పిహెచ్సి కేంద్రానికి భవన నిర్మాణం కొరకు నిధులు వస్తాయని అలా అలా రాని యెడల పరిశీలిద్దామని ఆయన తెలిపారు. రాచినాయ పల్లె సర్పంచ్ సొంట్టం నారాయణరెడ్డి మాట్లాడుతూ, రాచినాయపల్లె లో త్రాగునీటి సమస్యకు ఇబ్బందిగా ఉందని త్రాగునీటికి చిన్న పైపులు వేయడం వల్ల వాటికి చిల్లులు పడి లీకేజీలు ఎక్కువగా ఉన్నాయని త్రాగునీటికి ఇబ్బందిగా ఉందని గత సమావేశంలో కూడా ఈ విషయంపై చర్చించడం జరిగిందన్నారు. త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపడం జరుగుతుందని జే జే యం నిధుల ద్వారా పనులు చేపడతామని సర్పంచ్ కు ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. అలాగే ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ చెన్నూరులో గతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని వాటిని మళ్ల అధికారులు పరిశీలించాలని, అలాగే లోతట్టు ప్రాంతాలకు సంబంధించిన డ్రైనేజీ లన్నిటిని లెవెల్ గా తీసుకునేందుకు ఒక ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కరించకపోతే అలాంటి అధికారులు అక్కర్లేదని అధికారులందరూ సమన్వయంతో పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన సమావేశంలో అధికారులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, సీఐ పురుషోత్తం రాజు,ట్రాన్స్కో ఏ ఈ రామలింగారెడ్డి, డాక్టర్ చెన్నారెడ్డి, డాక్టర్ సతీష్, వ్యవసాయ అధికారి శ్రీదేవి, మండల విద్యాధికారి గంగిరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఉమా మహేశ్వర్ రెడ్డి, పి ఆర్ ఏ ఈ మల్లికార్జున, మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారిమఠంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే సహించం




**మైదుకూరు, సూర్య వాస్తవం:** పుణ్యక్షేత్ర మైన మైదుకూరు నియోజకవర్గం లోని బ్రహ్మంగారిమఠంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహిస్తే సహించబోమని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ అన్నారు. సోమవారం బ్రహ్మంగారిమఠం మండలంలోని సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ మండల కార్యదర్శి గోవిందస్వామితో కలిసి విలేకరులతో మాట్లాడుతూ... మద్యపానం నిషేధించాల్సిన ప్రభుత్వాలు, మద్యం ఆదాయంతోనే ప్రభుత్వాలు నడపాల్సిన పరిస్థితికి రావడం అనేది చాలా సిగ్గుచేటని గత వైసిపి ప్రభుత్వం మద్యాన్ని నిషేదిస్తామని చెప్పి ప్రభుత్వమే మద్యం అమ్మకాలు చేపట్టిందని ప్రభుత్వ ఉపాధ్యాయులను మద్యం అమ్మకాల దగ్గర కాపలా పెట్టిందని వారు దుయ్యబట్టారు. నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాలతో చలగాట మాడిందని వారు ఆరోపించారు. ప్రస్తుతం కూటమీ ప్రభుత్వం లాటరీ పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు మద్యం అమ్మకాలను అప్ప చెప్పుతుందని ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి మద్యం అమ్మకాలు వెళ్లడంతో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహించే అవకాశం ఉందని గత ప్రభుత్వంలో మండలానికి ఒక్క షాప్ మాత్రమే అనుమతి ఉండేదని ప్రస్తుతం రెండు షాపులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని దీనిని అదనుగా తీసుకొని మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే సహించబోమని వారు పేర్కొన్నారు. పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠానికి వివిధ రాష్టల నుండి పెద్ద ఎత్తున భక్తులు యాత్రికులు వస్తుంటారని బ్రహ్మంగారిమఠం లోని ఐదు రోడ్ల కూడలిలో మద్యం బాబులు చేస్తున్న హంగామా అంతా ఇంతా కాదని దీనివల్ల యాత్రికులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతమని పుణ్యక్షేత్రంలో విచ్చలవిడి బెల్ట్ షాపుల కారణంగా మఠం పవిత్రతను కోల్పోతుందని మద్యం దుకాణాలను చేజిక్కించుకున్న యజమానులు మఠం పవిత్రతను దృష్టిలో పెట్టుకొని బ్రహ్మంగారిమఠంలో బెల్ట్ షాపుల అమ్మకాలకు అవకాశం ఇవ్వకూడదని వారు విజ్ఞప్తి చేశారు. అలా కాకుండా ఆదాయం కోసం బెల్టు షాపులను ప్రోత్సహించే ప్రయత్నం చేస్తే ప్రజలతో కలిసి అడ్డుకుంటామని వారు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గోవిందస్వామి మండల కమిటీ సభ్యులు గండి సునీల్ కుమార్. మండల నాయకులు రాహుల్, భాస్కర్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# శివ సూర్య హైస్కూల్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం




**మైదుకూరు, సూర్య వాస్తవం:** 1999 - 2000 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం శ్రీ శివ సూర్య స్కూల్ సాయినాథ పురం, మైదుకూరులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అప్పటి కరస్పాండెంట్ లింగాల సూర్యనారాయణ రెడ్డి దంపతులు, ప్రస్తుత కరస్పాండెంట్ యస్. పోతులూరయ్య, యస్ భాస్కర్, యం.గిరి బాబు మొదలైన వారు పాల్గొన్నారు. అలాగే అప్పటి ఉపాధ్యాయులు అందరూ పాల్గొనడం ముదావహం. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ మన పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం చేసి, ఉద్యోగాలు సాధించడమే కాకుండా, క్రమశిక్షణకు మారుపేరుగా జీవితంలో వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. అలాగే ప్రస్తుత తరాలు విద్యార్థులు సక్రమమైనటువంటి మార్గంలో ప్రయాణిస్తూ గురు పరంపర ని కొనసాగించినట్లయితే భవిష్యత్తుకు భరోసా ఇచ్చిన వాళ్ళమవుతామంటూ చక్కని సందేశాన్ని ఇచ్చారు. అలాగే మిగిలిన వారు ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల మధ్య అంతరాలు పెరగడంతో క్రమశిక్షణ రాహిత్యానికి దారితీస్తుందని ఇలాంటివి పునరావృతం కాకుండా తల్లిదండ్రులు తమదైన బాధ్యతతో మెలగాలని ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య పాత్ర పోషించిన బ్యాచ్మెట్ విద్యార్థి కోటయ్యగారి గురుమోహన్ కార్యక్రమం కొనసాగింపు కొరకు ఎంతో శ్రమ తీసుకోవడం, అది చివరికి అందరి విద్యార్థుల అపూర్వ సమ్మేళనానికి అంకురార్పణ జరిగింది. మరో విద్యార్థి బురుగొల్ల మనోహర్ సమూహంలోని సభ్యులందరికీ మరియు ఉపాధ్యాయులకు రుచికరమైనటువంటి భోజనాన్ని ఏర్పాటు చేయడం, తోటి విద్యార్థులు మరిచిపోలేని సన్నివేశాలుగా మిగిలాయంటూ ఉపాధ్యాయుల మన్ననలతో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది. పూర్వపు విద్యార్థిని విద్యార్థులచేత ఉపాధ్యాయులను పూల మాల, శాలువా, మెమెంటో సత్కరించారు. అదే విదంగా మనోహర్ ను సహాయ సేవా సంస్థ ద్వారా కరోనా సమయంలో పేదవారికి నిత్యావసర సరుకులు, అన్నదానం, రక్త దానం పై మిత్రులకు అవగాహన కల్పించి అత్యవసర సమయంలో రక్తదానం మిత్రులతో చేయించి ఇప్పటి వరకు (2015 నుండి) 20 సార్లు రక్తదానం చేసిన పూర్వపు విద్యార్థి కోటయ్యగారి గురు మోహన్ ను ఇరువురిని సూర్య నారాయణ రెడ్డి మరియు విద్యార్థులు శాలువా పూల మాలతో తో సత్కారం చేశారు.

## ప్రజాస్వామ్య దేశంలో ఈవీఎంలు శాసించే రోజులు వచ్చాయి



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** ప్రజాస్వామ్య దేశంలో ఈవీఎంలు శాసించే రోజులు వచ్చాయని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఆయన మాట్లాడుతూ భారతదేశం గతంలో గొప్ప ప్రజాస్వామ్య దేశమని, ప్రజలే పాలకులను ఎన్నుకునే వారని, కానీ ప్రస్తుతం ఈవీఎం మిషన్లు, ఈవీఎం మిషన్ల వెనుక వున్న స్వార్థ రాజకీయ శక్తులే శాసిస్తున్నాయని వివరించారు. గత నాలుగు నెలల క్రితం ఆంధ్ర ప్రదేశ్ లో జరిగిన ఎన్నికలలో ప్రజలే స్వయంగా తమ ఓట్లు వైసీపీ కి వేస్తే ఏమయ్యాయని ప్రశ్నించారని, ప్రస్తుతం హర్యానా ఎన్నికలలో కూడా ఇదే విధంగా ప్రజా గ్రహం వలన ఈవీఎం మిషన్ల విషయం మరోసారి తెరపైకి వచ్చిందని వివరించారు. ఈవీఎం మిషన్ల విషయంలో ప్రజల అపోహలు తీర్చాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం మాత్రం కేంద్రంలోని అధికార బిజేపి చేతిలో కీలుబొమ్మలా మారిందని విమర్శించారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు అయినా జోక్యం చేసుకోవాలని కోరారు. కేవలం ప్రపంచంలో 18 దేశాలలో మాత్రమే అమలులో వున్న ఈవీఎం మిషన్లను భవిష్యత్తు ఎన్నికలలో వినియోగించరాదని, వినియోగించిన పక్షంలో తాను రానున్న ఎన్నికలలో పోటీ చేయనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మాజీ టిటిడి బోర్డు మెంబర్ టంగుటూరి మారుతీ ప్రసాద్, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, మన్నె సత్యం, గరిశపాటి లక్ష్మీదేవి, నాయకులు ద్వార్శల భాస్కర్ రెడ్డి, పోసా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ వారోత్సవాలు



**దువ్వూరు, సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ ఉపాధి హామీ ఎపిఓ వసంత కుమార్‌లు పేర్కొన్నారు. సోమవారము మండల పరిధిలోని నారాయణ పల్లె, ఇడమడక, ఐ.బయనపల్లె గ్రామాలలో సిమెంట్ రోడ్లకు పల్లె పండుగ వారోత్సవాల భాగంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ, ఎపిఓ వసంత కుమార్ లు మాట్లాడుతూ నారాయణపల్లె గ్రామంలో 8 లక్షల రూపాయలు నిధులతో, ఇడమడక గ్రామంలో 20 లక్షల రూపాయలు నిధులతో, బయనపల్లె గ్రామంలో 5 లక్షల రూపాయలు నిధులతో సిమెంట్ రోడ్లకు భూమి పూజ నిర్వహించినట్లు వారు తెలిపారు. 2 కోట్ల 61 లక్షల 30 వేల రూపాయల నిధులు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద దువ్వూరు మండలానికి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. అందులో భాగంగా మూడు గ్రామాలలో సిసి రోడ్లకు భూమి పూజ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ పి.సుబ్రహ్మణ్యం, ఈవోపీఆర్డి శివ ప్రసాద్, ఉపాధి హామీ ఈసీ ఇందిరా ప్రియాంక, ఆయా గ్రామల సర్పంచుల నరసమ్మ, టిడిపి నాయకులు, పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్ రెడ్డి, సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ చక్ర పరివర్తన దివస్



**దువ్వూరు, సూర్య వాస్తవం:** దువ్వూరు మండలం మరియు కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్మచక్రం పరివర్తన దివస్, అశోక విజయదశమి కార్యక్రమా లు స్థానిక మండల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బిఎస్ ఐ జిల్లా ప్రెసిడెంట్ వై.అజయ్ బాబు, బుద్ధవందనంతో కార్యక్రమం నిర్వహించారు. డి.ఎస్ జయరాం మండల తాసిల్దార్ అక్బర్ బాషా, డిప్యూటీ తాసిల్దార్‌లు బి. వేణుగోపాల్, అలీఖాన్, భూ సర్వే డిప్యూటీ తహసిల్దార్ కరిముల్లా, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుర్గన్న బుద్ధుని గురించి, అంబేద్కర్ గురించి, బౌద్ధ దీక్షను గురించి, సందేశం ఇవ్వడం జరిగింది. మానవాళికి మార్గదాత గౌతమ బుద్ధుడని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఇజ్రాయిల్, సుబ్బయ్య, సాయి తేజ, హరీష్, స్వామినాథం, చరణ్, గురు, భాష, వీఆర్వోలు విఆర్ఏలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తాటి గుంటపల్లె గ్రామంలో జోరుగా భూ ఆక్రమణలు

**వీరబల్లి, సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలంలోని తాటి గుంట పల్లె గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన భూ పంపిణీ కార్యక్రమంలో ఎక్కువగా భూ ఆక్రమణలు జరిగినట్లు ఆప్రాంత రైతులు ప్రజల నుంచి సమాచారం. గ్రామపంచాయతీకి సంబంధించి విఆర్ఓ చాన్ బాషా విధులు నిర్వహించాల్సి ఉండగా అతనికి అతను ఆరోగ్యంతో ఉండడం వలన అతనికి బదులుగా బినామీలుగా ఆ గ్రామపంచాయతీలో సుధాకర్, నరసింహులు పనిచేస్తూ భూములను వారి ఇష్టానుసారంగా ఇతరులకు భూ పంపిణీలో భాగంగా భారీగా ముడుపులు తీసుకొని ఆ ప్రాంతంలోని భూములను పరువురికి పట్టాలు పెట్టీనట్లు పలువురు నుంచి ఆరోపణలు వస్తున్నాయి. సచివాలయ పరిధిలో వీఆర్వో స్థానంలో మరో విఆర్ఓ కు బాధ్యతలు అప్పగించాల్సిన రెవెన్యూ అధికారులు కొందరి ప్రైవేట్ వ్యక్తులను ఆ సచివాలయంలో వీఆర్వో చాన్ బాషా కింద పని చేస్తూ వారిష్టానుసారంగా ప్రభుత్వ భూములను ఇతరులను ఇతరులకు పట్టాలు పెట్టినట్లు ఆ గ్రామంలోని పలువురు ఆరోపిస్తున్నారు ఈ విషయమై చాలామంది రెవెన్యూ అధికారులకు బినామీ విఆర్వోలుగా పని చేస్తున్నారని వీఆర్వో అనారోగ్యంతో ఉండడం వలన ప్రభుత్వ విఆర్ఓ ను డిప్యూటేషన్ పై వేయాల్సి ఉండగా అలాంటివి చేయకుండా ఆ గ్రామపంచాయతీ పరిధిలో బినామీ ల చేత అసైన్మెంట్ కార్యక్రమాన్ని చేయించి ఎక్కువగా ప్రభుత్వ భూములను ఇతరులకు పట్టాలు పెట్టించినట్లు పలువురు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా గతంలో తాసిల్దారు తాటిగుంటపల్లె గ్రామ పరిధిలో డిస్ప్యూట్ అన్న ఓ భూమికి ప్రభుత్వ స్థలం బోర్డు పెట్టినప్పటికీ బినామీగా పనిచేస్తున్న వీరు ఆ బోర్డును తీసెసీ వారి వద్ద నుంచి ముడుపులు తీసుకొని ఆ బోర్డును కనిపించకుండా చేయడం ఒక ఉదాహరణ అని చెప్పవచ్చు. ఇప్పటికైనా బి నామీలుగా పని చేస్తున్న వారిని తొలగించి వారి స్థానంలో ఆ పంచాయతీకి రెగ్యులర్ విఆర్వోను నియమించినట్లయితే అవినీతి అక్రమాలు చోటు చేసుకోకుండా ఉంటాయని ఆ గ్రామ ప్రజలు. ప్రజాప్రతినిధులు పలువురు కోరుతున్నారు. అంతేకాకుండా అవినీతి ఆక్రమణలు పాల్పడిన వీరిపై తగు చర్యలు కూడా తీసుకోవాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఎంతైనా లేకపోలేదు.

## పంట నమోదుపై సామాజిక తనిఖీ గ్రామ సభ

### - వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు, సూర్య వాస్తవం:** 2024 ఖరీఫ్ సీజన్ లో( ఈ క్రాప్) పంట నమోదు చేసుకున్న రైతులవివరాలు తెలియజేసినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం దువ్వూరు మండలం చిన్న సింగనపల్లె గ్రామంలో ఖరీఫ్ 2024 పంట కాలానికి సంబంధించి రైతు భరోసా కేంద్రం పరిధిలో రైతులు సాగు చేసిన వివిధ రకాలైన పంటలు ఉల్లి, వరి, వేరుశనగ తదితర పంటలు రైతులు సాగుచేసిన పంట పొలాలకు వెళ్లి పరిశీలించిన వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్కరూ పంటను ముందుగా నమోదు చేసుకోవాలని ప్రభుత్వం నుంచి వచ్చే సౌకర్యాలు పొందవచ్చునని తెలిపారు. అలాగే ఖరీఫ్ సీజన్లో పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు పేరు సచివాలయం నందు నోటీస్ బోర్డులో పెట్టడం జరిగిందని తెలిపారు. రబీ సీజన్ త్వరలో ప్రారంభం అవుతుందని రబీలో వేసిన పంట పొలాలు పంట నమోదు చేయించుకోవాలని ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే పంట నమోదు మొదలు పెడతామని వ్యవసాయ అధికారి తెలిపారు. కార్యక్రమంలో చిన్న సింగన పల్లె విలేజ్ అర్టికల్చర్ అసిస్టెంట్ గంగా ఈశ్వరి, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ విజయేశ్వరి వృద్ధాశ్రమంలో దివ్యాంగులకు నిత్యావసర సరుకుల వితరణ



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ విజయేశ్వరి వృద్ధాశ్రమం నందు సోమవారం గండ్లూరు వీర శివారెడ్డి జన్మదిన సందర్భంగా దివ్యాంగులకు నిత్యావసర సరుకులు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఏపి ఎంటిఎస్ షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ అంగవైకల్యం శాపంకాదని, వైద్యసంబంధమైన, జన్యుసంబంధమైన కారణాలవల్ల వివిధరకాల వైకల్యాలు ప్రాప్తిస్తాయని, ప్రజలు శాస్త్రీయదృక్పథాన్ని అలవర్చుకుని, మేనరిక వివాహాలకు దూరంగా ఉండి, పౌష్టికాహారం తీసుకోవడం, అంటువ్యాధులకు దూరంగా ఉండడం తదితర ముందు జాగ్రత్త చర్యలతో వైకల్యాన్ని నివారించవచ్చునని, వికలత్వం ప్రాప్తించిన దివ్యాంగులు నిరాశ, నిస్పృహలను విడనాడి, ఆశావహదృక్పథంతో తమ జీవితగమ్యాన్ని చేరుకోవాలని, ఎంతోమంది మహనీయుల తమ శారీరకవైకల్యాన్ని అధిగమించి అద్భుతాలు సృష్టించారని, వారి స్ఫూర్తితో వికలాంగులు విభిన్న ప్రతిభవంతులుగా మారి సమాజ సేవకులుగా అందరికీ ఆదర్శంగా నిలవాలని, అదేవిధంగా తన కుమారుడు నవీన్, కోడలు శరణ్య పట్టణంలో మంచి వైద్య నిపుణులుగా పేరుతెచ్చుకోవడంతో పాటు, సమాజా సేవా కార్యక్రమాలో ఎల్లప్పుడూ ముందుంటారని, వారి సేవాతత్పరతను కొనియాడారు.

## తృటిలో తప్పిన ప్రమాదం




**పులివెందుల, సూర్య వాస్తవం ప్రతినిధి:** పులివెందుల పట్టణంలోని జేఎన్టీయూ కళాశాల వద్ద టిప్పర్ ను ఆర్టీసీ బస్సు ఢీకొంది. సోమవారం ఉదయం జరిగిన ఈ సంఘటనలో మనుషులకు ఎవరికి గాయాలు కాలేదు. పులివెందుల నుంచి తాడిపత్రి వెళ్తున్న ఆర్టీసీ బస్సు అటువైపుగా వెళ్తున్న టిప్పర్ను ఢీకొంది ఈ సంఘటనలో బస్సు ముందు అద్దం పగిలిపోయింది వేగంగా వెళుతున్న టిప్పర్ ఒకసారిగా ఆగడంతో వెనుకనే ఉన్న ఆర్టీసీ బస్సు దీనికి ఢీకొంది.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్రరతన్ అవార్డుకు ఎంపికైన భూమిరెడ్డి రవికళ్యాణ్



**మైదుకూరు, సూర్య వాస్తవం:** మహారాష్ట్ర రాజధానిలో ఉన్న ముంబై( బొంబే) లో ప్రముఖులు, ముఖ్య అతిధుల మధ్య భూమిరెడ్డి రవికళ్యాణ్‌కు నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర రతన్ అవార్డు మరణం లేని మహాయోధుడు స్వాతంత్ర్య భారతంకోసం పోరాడుతూ కనుమరుగైన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్రరతన్ అవార్డు తీసుకోవడం ఎంతో సంతోషదాయకం. మనలోని అణువణువు అర్పితం ఈ దేశానికి సమర్పితం. స్వాతంత్ర యోధుల, వీరుల సేవలు మరువలేనిది దేశ సేవకుల చరిత్రలు ఆదర్శాలు రేపటి భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ఈనాటి యువతరానికి తెలియజేయడం నావంతు బాధ్యత. ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కడప జిల్లా మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ఉండే భూమిరెడ్డి మనోహర్, భూమిరెడ్డి మార్తమ్మ దంపతుల చివరి కుమారుడు భూమిరెడ్డి రవికళ్యాణ్ కు ముంబైలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర రతన్ అవార్డు కు ఎంపిక కావడం జరిగిందని భూమిరెడ్డి రవి కళ్యాణ్ మైదుకూరులోని శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ (ఎస్ బి ఎస్ వై ఎం) డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ గా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా తెలుగు లెక్చరుగా ఉన్నారని ఇతని ఉన్నతమైన సేవలను గుర్తించి సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర రతన్ అవార్డు ఎంపిక చేయడం జరిగిందని ఇదివరకు కళా, సేవ రంగాలలో ఆయన వరించిన అవార్డులు పురస్కారాలు జాతీయ సేవా పథకం ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అవార్డు, గిడుగు కళాసాహిత్య జాతీయ పురస్కారం, పాన్ ఇండియా ఐకానిక్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు,కళారత్న, సేవారత్న, కడప జిల్లా సేవరత్న, కేబీఆర్ సంస్థ జాతీయ సేవ రత్న పురస్కారం, జనసేన సొసైటీ యూత్ పార్లమెంట్ బెస్ట్ విషెస్ పురస్కారం, ఢిల్లీలో ట్రైబల్ ట్రైనింగ్ జన జాగృతి ప్రశంసా పత్రం, అసాంఘిక కార్యక్రమాలు మత్తు పదార్థాల నిర్మూలనపై పరిష్కారం వివిధ అవార్డులతో సమాజసేవ కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్న భూమిరెడ్డి రవి కళ్యాణ్ కు ముంబయి, పూర్వం దీనిని బొంబే అని పిలిచే ఇది భారత దేశంలోని ఒక ముఖ్య నగరం. ఇది మహారాష్ట్ర రాష్ట్ర రాజధాని, భారత దేశంలో ఢిల్లీ తర్వాత రెండవ అత్యంత జన సమ్మర్ధం గల నగరం. అలాగే ప్రపంచంలో జనభా పరంగా ఏడో స్థానంలో ఉంది. దీని ప్రస్తుత జనాభా 13 మిలియన్లు. ఇది మహారాష్ట్రలోని పశ్చిమ సముద్ర తీరంలోని సాష్టీ ద్వీపంలో ఉంది. అటువంటి మహానగరమైన ముంబై లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర రత్న అవార్డు పొందడం ఎంతో సంతోషదాయకమని ముంబై ముఖ్య అతిథులు మిస్టర్ షేక్ చంద్ పాషా ఇంటర్నేషనల్ సోషల్ యాక్టివిటీస్ ఎన్నారై సెల్ హైదరాబాద్ తెలంగాణ, శ్రీమతి సంఘమిత్ర షెల్కే, జైలర్ - అమరావతి సెంట్రల్ జైలు, డా. అజీత్ మాన్యాల్, సామాజిక/రాజకీయ కార్యకర్త. బీజేపీ కార్యదర్శి, ముంబై. చైర్మన్-బాంద్రా హిందూ అసోసియేషన్, ప్రొఫెసర్ డా. అఫ్షాన్ లహేజీ మహిళా డెంటల్ కౌన్సిల్ ప్రోగ్రామ్ డైరెక్టర్, డాక్టర్ విక్రమ్ చౌరాసియా, కో-ఆర్డినేటర్. శూన్య సే శిఖర్ ఫౌండేషన్. ఢిల్లీ (ఆలోచకుడు, రచయిత, సామాజిక కార్యకర్త), మోహన్ సబర్వాల్-కో-ఆర్డినేటర్ శూన్య సే శిఖర్ ఫౌండేషన్ సోషల్ వర్కర్, పంజాబ్, శ్రీమతి ఫర్హా దబెస్తానీ, సినీ నిర్మాత సామాజిక కార్యకర్త, ఆనంద్ ఆచార్య అధ్యక్షుడు అంతర్జాతీయ మానవ హక్కుల మహారాష్ట్ర, అశోక్ బల్వంత్ సాబ్లే, ఇండియన్ నేవీ రిటైర్డ్ ఆఫీసర్ సోషల్ వర్కర్ స్కూల్ టీచింగ్, డాక్టర్ రోహిత్ పిసల్, పిసల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ యజమాని క్షుషా గోల్డ్ చీఫ్ ప్యాటర్న్ ఆఫ్ అయుతయ మంత్రిత్వ శాఖ థాయ్‌లాండ్ వ్యవస్థాపకుడు, ఆచార్య ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.ఎన్.తివారీ, దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ అవార్డ్ ఫిల్మ్ ఫౌండేషన్ చైర్మన్, కార్స్ డీ సింగ్ అనుభవజ్ఞుడు ఇండియన్ నేవీలో కమాండింగ్ ఆఫీసర్/సెకండ్ ఐగా పనిచేశారు. సెలబ్రిటీ యాంకర్, ముఖ్య అతిథి మాస్ విమల్ బఫనా అధ్యక్షురాలు మహిళా విభాగం జైన సదస్సు. నోబెల్ శాంతి బహుమతికి నామినీ పద్మశ్రీ డా.ముఖేష్ బాత్రా స్కిన్ స్పెషలిస్ట్, డాక్టర్ సందీప్ బైపుల్, రొమ్ము క్యాన్సర్ నిపుణులు, డా.సుధీర్ తారే విష్ణు శాంతి దూత్ నోబెల్ శాంతి బహుమతి నామినీ, సోదరి. బెర్టిల్లా కాప్రా అంతర్జాతీయ సామాజిక కార్యకర్త, మిస్టర్ జితేంద్ర సింగ్, ఇండియన్ నేవీ సైనిక్ విక్రేత, మధుసూదన్ సువేకార్గిల్ రియల్ హీరో శౌర్య చక్ర ప్రాప్ట్,పర్షోతం హన్స్,(పాంపీ) కరీనా కపూర్, తమన్నా భాటియాతో సెలబ్రిటీ హెయిర్ మేకప్ ఆర్టిస్ట్, విఐపి అతిథులుకల్నల్ డా. వసంత్ రామచంద్ర బల్లెవార్, డాక్టర్ యశ్ వర్ధన్ సింగ్, యశ్ వర్ధన్ సింగ్ (పిన్న వయస్కుడైన చరిత్రకారుడు యుపిఎస్సి విద్యావేత్త), మిస్టర్ మంగేష్ అనంత్ నాయక్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆపరేషన్ 26.11.208, గ్యాలంట్రీ అవార్డు విజేతకు ప్రెసిడెంట్ పోలీస్ మెడల్, మిస్టర్ కెప్టెన్ ప్రదీప్ పట్నాయక్, ఇండియన్ ఆర్మీ కార్గిల్ హీరో, మిస్టర్ నారాయణ్ వాడేకర్, జూనియర్ వారెంట్ ఆఫీసర్, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (మార్చి 1983-మార్చి 2003), ఎయిర్‌క్రాఫ్ట్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఫైటర్ జెట్, ఎయిర్‌క్రాఫ్ట్ హంటర్ ఎం.కె 56, మిగ్ 27 ఎయిర్ క్రాఫ్ట్‌లలో పనిచేశారు. ఆపరేషన్ సఫేద్ సాగర్ (కార్గిల్ యుద్ధం) 1999, మిస్టర్ జితేందర్ మసిహ్ గౌరవ్ గ్లోబల్ క్రిస్టియన్ అధ్యక్షుడు ముఖ్యఅతిథిలైన వారి చేతుల మీదుగా ముంబైలో శూన్యసే శిఖర్ ఫౌండేషన్ డైరెక్టర్ ఆర్గనైజేషన్ నోబెల్ శాంతి బహుమతికి నామిని డాక్టర్ చందర్ కాలాసింగ్ వారి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర రతన్ అవార్డు. అక్టోబర్ 18 వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు వాటర్ పోర్ట్ బిల్డింగ్ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నమెంట్ బిల్డింగ్-1 సిడి బార్ బీవాళ రోడ్డు జలవాద్ నగర్ జుహులిన్, అందేరి వెస్ట్, మహారాష్ట్ర రాజధాని ముంబైలో అవార్డు దేశ స్వాతంత్ర సమరయోధులలో ఒక్కరైనా ఫ్రీడమ్ ఫైటర్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర రతన్ అవార్డును ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఉత్తమ అవార్డు గ్రహీత భూమిరెడ్డి రవి కళ్యాణ్ తీసుకుంటున్నట్లు తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే పుత్తాకృష్ణ చైతన్య రెడ్డి



**చెన్నూరు, సూర్య వాస్తవం:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందు కెళుతుందని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలం లోని రామనపల్లి గ్రామ పంచాయతీ లోని మోడాల వద్ద చిన్నమాచుపల్లి మెయిన్ రోడ్డు నుండి, రామనపల్లె వరకు 80 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలలోని ప్రజల మౌలిక వసతుల కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు, అందులో భాగంగానే చిన మ్యాచుపల్లి వద్ద నుండి, రామనపల్లి వరకు 80లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో లాగా కాకుండా ఎక్కడైతే సమస్య ఉందో ఆ సమస్యను గుర్తించిన వెంటనే ఆ సమస్యకు పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. చిన్నమాచు పల్లె హైవే నుండి రామనపల్లె కు పోయే రహదారి గుంతలమయమై, అటు బాటసారులు, ఇటు వాహనదారులు వెళ్లేందుకు చాలా ఇబ్బందులకు గురైయ్యేవారని తెలిపారు. ఈ రోడ్డు చూసిన వెంటనే 80 లక్షల రూపాయల కేటాయించి వెంటనే పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం, అభివృద్ధి సంక్షేమం రెండు కల్లుగా పనిచేస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నూరు క్లస్టర్ ఇంచార్జ్ తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి (బుజ్జన్న) మాజీ అటవీ శాఖ డైరెక్టర్ రామన శ్రీలక్ష్మి,రామన చంద్రమోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ పుత్తా వేణుగోపాల్ రెడ్డి, జిల్లా పార్లమెంటరీ అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్, బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం, ఐ టి డి పి మణికంఠ, రాజారెడ్డి, బి. మురళి, రమేష్, కత్తి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ వార్షికోత్సవాలో పల్లె పండుగ




**పులివెందుల, సూర్య వాస్తవం:** పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలం స్థానిక వేముల గ్రామంలో చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్ధసారధి రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు చెప్పిన విధంగా ఆగస్టు 23 న నిర్వహించిన గ్రామ సభల్లో తీసుకున్న నిర్మాణాలకు అనుగుణంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది అని పేరు పేర్కొన్నారు. ఉపాధి హామీ నిధులతో ప్రగతికి అండగా 30 వేల పనులు ఉపాధి పనులకు 4500 కోట్లు బడ్జెట్ కేటాయించారు అని పేర్ల పార్ధసారధి రెడ్డి పేర్కొన్నారు. ఉపాధి హామీ పనిలో భాగంగా పేద మరియు మధ్యతరగతి ఎనిమిది లక్షల కుటుంబాలకు వందరోజుల పని ఇవ్వడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఉపాధి హామీ నిధులతో 3000 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, 500 కిలోమీటర్ల బీటీ రోడ్లు, 25 వేల గోకులాల షెడ్లు, పదివేల ఎకరాలలో నీటి సంరక్షణ ట్రించులు ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ అధికారులు ఈవోపీఆర్డి పద్మావతి, ఏఈపిఆర్ అబ్దుల్లా, ఏపీఎం ఆంజనేయులు, ఉపాధి హామీ ఈసీ మధుసూదన్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ.

## అభివృద్ధి పనులకు భూమి పూజ



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** 28.34 లక్షల నిధులతో చౌటపల్లె పంచాయతీలో అభివృద్ధి పనులకు భూమి పూజ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి నిర్వహించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా మండల పరిధిలోని చౌటపల్లె గ్రామానికి ప్రభుత్వం నుండి గ్రామ పంచాయితీ అభివృద్ధికి విడుదలైన 28.34 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమంతో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిన పంచాయతీల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించి, అభివృద్ధి పనులకు అంచనా వేసి వెంటనే నిధులు మంజూరు చేయించి, పనులను ప్రారంభించేందుకు భూమి పూజ నిర్వహించామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మార్తల ఈశ్వరమ్మ, లక్ష్మిరెడ్డి, రమణారెడ్డి, పంచాయితీ అధికారులు పాల్గొన్నారు.

## నవంబర్ 22న 'మెకానిక్ రాకీ'

# థియేట్రికల్ రిలీజ్



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మోస్ట్ ఎవైటెడ్ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ 'మెకానిక్ రాకీ'తో అలరించడానికి రెడీగా వున్నారు. ఈ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఇంట్రస్టింగ్ టీజర్‌తో చాలా క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. మొదటి రెండు పాటలకు కూడా అద్భుతమైన స్పందన వచ్చింది. రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిర్మిస్తున్నారు. సినిమా విడుదల తేదీకి సంబంధించిన అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. మెకానిక్ రాకీ నవంబర్ 22న థియేటర్లలోకి రానుంది.

రిలీజ్ డేట్ పోస్టర్‌లో విశ్వక్ సేన్ ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్ తో కనిపించారు. మీనాక్షి సాంప్రదాయ చీరలో, శ్రద్ధా మోడరన్ అవుట్ ఫిట్ లో ఆకట్టుకున్నారు. మెకానిక్ రాకీ ట్రైలర్‌ను ఈ నెల 20న విడుదల చేయనున్నట్లు పోస్టర్ లో తెలియ జేశారు మేకర్స్. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్ అందిస్తున్నారు. మనోజ్ కటసాని డీవోపీ గా పనిచేస్తున్నారు.

అన్వర్ అలీ ఎడిటర్, క్రాంతి ప్రియం ప్రొడక్షన్ డిజైనర్. సత్యం రాజేష్, విద్యాసాగర్ జె ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్.

# 'కంగువ'లో ఏఐ టెక్నాలజీ




తమిళ హీరో సూర్య నటించిన తాజా చిత్రం 'కంగువ'. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఫ్రెంచ్, ఇంగ్లీష్, స్పానిష్ బాషల్లో విడుదల చేయబోతున్నారు. వాస్తవంగా ఈ సినిమా ఈనెల 10న విడుదల చేయాల్సివుంది. రజనీకాంత్ నటించిన 'వేట్టయాన్' సినిమా అదేరోజు విడుదల కావటంతో వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఎక్స్ (ట్విట్టర్)లో నెటిజన్లతో కంగువ నిర్మాత కేజీ జ్ఞానవేల్ ముచ్చడించారు. 'కంగువ' కోసం ఏఐ టెక్నాలజీ ఉపయోగించినట్లు చెప్పారు. తమిళం వరకూ సూర్య డబ్బింగ్ చెప్పగా%ా%మిగతా భాషల్లో మాత్రం ఏఐ సహాయంతో పూర్తిచేస్తామన్నారు. తమిళ ఇండిస్ట్రీలో ఇలా ఏఐ టెక్నాలజీ ఉపయోగించటం ఇదే మొదటిసారి. 'కంగువ' విషయానికొస్తే కంగ అనే ఓ యోధుడి జీవితమే స్టోరీ అని తెలుస్తోంది. ఈ సినిమాలో సూర్య దాదాపు ఆరు గెటప్స్‌లో కనిపిస్తాడని సమాచారం. బాలీవుడ్‌కు చెందిన దిశా పఠానీ హీరోయిన్. బాబీడియోల్ విలన్. జగపతిబాబు, యోగిబాబు, కోవై సరళ తదితరులు కీలకపాత్రలు చేశారు.

## సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'ఘటికాచలం'



నిఖిల్ దేవాదుల, సమ్యురెడ్డి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఘటికాచలం'. సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి అమర్ కామేపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీ టీజర్‌ను మేకర్లు విడుదల చేశారు. ఇంటెన్స్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈమూవీలో ప్రభాకర్, ఆర్వికా గుప్తా, జోగి నాయుడు, సంజరురారు చుర, దుర్గాదేవి కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఫేవియో సంగీతాన్ని అందిస్తున్నారు.

## అభిషేక్ నామా కొత్త ప్రాజెక్టు 'నాగబంధం'




అభిషేక్ నామా కథ, స్క్రీన్ ప్లే అందిస్తున్న తాజా చిత్రం 'నాగబంధం– ది సీక్రెట్ ట్రెజర్. తాజాగా ఈ చిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చిరంజీవి ముహూర్తం షాట్‌కి క్లాప్ కొట్టారు. అభిషేక్ పిక్చర్స్‌తో కలిసి ఎన్‌ఐకె స్టూడియోస్ ప్రొడక్షన్ నంబర్ 1గా కిషోర్ అన్నపురెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తారక్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా సమర్పిస్తున్నారు. 'పెదకాపు' సినిమాలో నటించిన విరాట్ కర్ణ ఈ మూవీలో లీడ్ రోల్ పోషిస్తున్నారు. నభా నటేష్, ఐశ్వర్య మీనన్ ఫిమేల్ రోల్స్ చేస్తున్నారు. జగపతి బాబు, జయప్రకాష్, మురళీ శర్మ, బి.ఎస్. అవినాష్ ముఖ్యమైన పాత్రల్లో కనిపించనున్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ కెమెరా స్విచాన్ చేయగా, తొలి షాట్‌కి అజరు భూపతి దర్శకత్వం వహించారు. ఆసియన్ సునీల్ స్క్రిప్ట్‌ని మేకర్స్‌కి అందజేశారు.

## 'దో పత్తి' ట్రైలర్ విడుదల




బాలీవుడ్ హీరోయిన్ కృతిసనన్, కాజోల్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'దో పత్తి'. కృతి డ్రీమ్ ప్రాజెక్టుగా బ్లూ బటర్‌ఫ్లై ఫిలిమ్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం నేరుగా ఓటీటీలో విడుదల కానుంది. ఈ సినిమా నుంచి ట్రైలర్‌ను మేకర్లు విడుదల చేశారు. కృతిసనన్ పదేళ్లుగా నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ చిత్రం ద్వారా ఆమె నిర్మాణరంగంలోకి అడుగు పెట్టారు. ఈనెల 25 నుంచి 'దో పత్తి' సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్నట్లుగా అధికారికంగా మేకర్లు ఇప్పటికే ప్రకటించారు. హిందీతోపాటుగా తెలుగులో కూడా ఈ సినిమా అందుబాటులో ఉండనుంది. మిస్టరీ థ్రిల్లర్ కథతో రానున్న ఈ చిత్రంలో కాజోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. 2015లో దిల్‌వాలే సినిమాలో కృతిసనన్, కాజోల్ ఇద్దరూ కలిసి తొలిసారి నటించారు. సుమారు తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ 'దో పత్తి' సినిమాతో వెండితెరపై కనిపించనున్నారు.



# ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్

## - పాక్ తుది జట్టు ప్రకటన



ముల్తాన్ వేదికగా ఇంగ్లండ్‌తో జరగనున్న రెండో టెస్ట్ కోసం పాకిస్తాన్ తుది జట్టును సోమవారం ప్రకటించారు. తొలి టెస్ట్ ఆడిన పాక్ జట్టులో నాలుగు మార్పులు జరిగాయి. బాబర్ ఆజమ్, నసీం షా, షాహీన్ అఫ్రిది, అబ్రార్ అహ్మద్ స్థానాల్లో కమ్రాన్ గులామ్, నౌమన్ అలీ, సాజిద్ ఖాన్, జహిద్ మెహమూద్ తుది జట్టులోకి వచ్చారు. ఈ జట్టుకు సారథిగా షాన్ మసూద్ కొనసాగుతుండగా.. వైస్ కెప్టెన్‌గా సౌద్ షకీల్ వ్యవహరించనున్నారు. రేపటి నుంచి (అక్టోబర్ 15) ప్రారంభం కాబోయే ఈ మ్యాచ్ కోసం ఇంగ్లండ్ తుది జట్టును కూడా ఈరోజే ప్రకటించారు. ఇంగ్లండ్ జట్టులో రెండు మార్పులు జరిగాయి. గాయం నుంచి కోలుకున్న రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తిరిగి జట్టులోకి రాగా, పేసర్ గస్ అట్కిన్సన్ స్థానంలో మరో పేసర్ మాథ్యూ పాట్స్‌ను తుది జట్టులోకి వచ్చారు. క్రిస్ వోక్స్ స్థానంలో బెన్ స్టోక్స్ తుది జట్టులోకి వచ్చారు. ఓలీ పోప్ నుంచి స్టోక్స్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టనున్నారు.

ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్ కోసం పాక్ తుది జట్టు
సైమ్ అయూబ్, అబ్దుల్లా షఫీక్, షాన్ మసూద్ (కెప్టెన్), కమ్రాన్ గులామ్, సౌద్ షకీల్ (వైస్ కెప్టెన్), మొహమ్మద్ రిజ్వాన్ (వికెట్‌కీపర్), సల్మాన్ అలీ అఘా, ఆమెర్ జమాల్, నౌమన్ అలీ, సాజిద్ ఖాన్, జహిద్ మెహమూద్

పాక్‌తో రెండో టెస్ట్ కోసం ఇంగ్లండ్ తుది జట్టు..
జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జేమీ స్మిత్ (వికెట్‌కీపర్), బ్రైడన్ కార్స్, మాథ్యూ పాట్స్, జాక్ లీచ్, షోయబ్ బషీర్




మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లండ్ జట్టు పాక్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ 47 పరుగుల తేడాతో విజయాన్ని సాధించింది. ఈ మ్యాచ్‌లో పాక్ తొలి ఇన్నింగ్స్‌లో 500కుపైగా పరుగులు చేసినప్పటికీ ఇన్నింగ్స్ తేడాతో ఓటమిని చవిచూసింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్.. అబ్దుల్లా షఫీక్ (102), షాన్ మసూద్ (151), అఘా సల్మాన్ (104 నాటౌట్) సెంచరీలతో కదంతొక్కడంతో 556 పరుగులు చేసింది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్.. జో రూట్ డబుల్ సెంచరీ (262), హ్యారీ బ్రూక్ ట్రిపుల్ సెంచరీతో (317) విరుచుకుపడటంతో రికార్డు స్కోర్ (823/7 డిక్లేర్) చేసింది. 267 పరుగులు వెనుకపడి సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన పాక్ ఊహించని విధంగా పతనానికి (220 ఆలౌట్) గురై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. అఘా సల్మాన్ (63), ఆమెర్ జమాల్ (55 నాటౌట్) పాక్ పతనాన్ని కాసేపు అడ్డుకున్నారు.

# పోరాడి ఓడిన భారత్

## - కీలక మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై ఓటమి



షార్జా: ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన కీలక మ్యాచ్‌లో భారత్ 9 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. తొలుత టాస్ గెలిచిన ఆస్ట్రేలియా 20 ఓవర్లలో 152 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 142 పరుగులకు పరిమితమైంది. హర్మన్ ప్రీత్ కౌర్ (54) ఒంటరి పోరాటం చేసినప్పటికీ గెలిపించలేకపోయింది. దీప్తి శర్మ (29), షఫాలీ వర్మ (20) రాణించారు. ప్రస్తుతం టీమిండియా ఖాతాలో 4 పాయింట్లు ఉన్నాయి. నేటి మ్యాచ్‌లో పాక్‌పై న్యూజిలాండ్ గెలిస్తే ఆ జట్టు సెమీస్‌కు చేరుకుంటుంది. ఓడితే రన్‌రేట్ ఆధారంగా భారత్‌కు సెమీస్ అవకాశాలు ఉంటాయి.ఆస్ట్రేలియాలో గ్రేస్ హారిస్ 40 పరుగులు, తహ్లియా మెక్‌గ్రాత్ మరియు ఎల్లీస్ పెర్రీలు ఒక్కొక్కరు 32 పరుగులు చేశారు.

## విరాట్ కోహ్లీ ప్రపంచ స్థాయి క్రికెటర్



హైదరాబాద్ : రన్ మెషీన్ విరాట్ కోహ్లీ గురించి టీమ్‌ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. '2008లో కోహ్లీ అరంగేట్రం చేసినప్పటి నుంచి అతడిపై నా అభిప్రాయం మారలేదు. విరాట్ ప్రపంచ స్థాయి క్రికెటర్. శ్రీలంకపై తొలిమ్యాచ్‌లోనే ఆయనతో ఓపెనింగ్ బ్యాటింగ్ చేయడం నాకింకా గుర్తుంది. ఎప్పుడూ పరుగుల ఆకలితో ఉండటం ఆయన్ను దిగ్గజ క్రికెటర్‌ను చేసింది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా టెస్టు సిరీస్‌ల్లోనూ కోహ్లీ రాణిస్తారు' అని తెలిపారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )